ఈనాడు
సూర్యాపేట
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు


కాలువలు ఇలా ఉంటే నీరు పోయేది ఎలా?

- సిబ్బంది కొరతతో నీటి కాల్వల నిర్వహణ లోపం
- అవసరం మేర విడుదల కాని నీరు
- పెరిగిన ఆయకట్టు

చివరికి చేరదు.. చింత తీరదు

హుజూర్‌నగర్, గరిడేపల్లి, న్యూస్‌టుడే

యాసంగి నీటి విడుదలపై రైతుల్లో సంతోషం కంటే ఆందోళన అధికంగా కనిపిస్తోంది. ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు చెబుతున్నా రైతులు వరి నాట్లే వేస్తున్నారు. కనీసం చివరి భూముల వారైనా ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు చెబుతున్నా ఆ సూచనలు పాటించటం లేదు. దీని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని అధికారులు, రైతులు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ప్రతి ఎకరాకు నీరు ఇస్తామని చెప్పింది నిజమేకాని, ఆరుతడికి మాత్రమే ఇవ్వగలమని అధికారులు అంటున్నారు. ఇన్ని చెబుతున్నా అసలు నీటి విడుదలపై పర్యవేక్షణ, కాలువ నిర్వహణ మెరుగుపరుచుకుంటే కొంతవరకు ఇబ్బందులు అధిగమించే అవకాశం ఉంది.

ప్రభుత్వం చెబుతున్నది ఇదీ

సాగర్ ఎడమ కాలువ పరిధిలో యాసంగికి నాలుగు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. అందుకు 40 టీఎంసీలు కేటాయించారు. ఎనిమిది విడతల్లో ఆరుతడి పంటలకు మాత్రమే నీరు ఇస్తామన్నారు. అందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే మొదటి విడత విడుదల పూర్తిచేసి.. రెండో విడత నీటిని విడుదల చేశారు.

క్షేత్రస్థాయిలో జరుగుతున్నది ఇది

ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలువ చివరి భూముల వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మఠంపల్లి మండలం మట్టపల్లి మేజర్ పరిధిలో మొదటి విడతకు అసలు నీరు అందనే లేదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

షెట్టర్లు ఉన్నా రైతులే..


మొత్తం మిర్యాలగూడ సర్కిల్ పరిధిలో 2,134 డ్రాపులు ఉన్నాయి. వీటన్నింటికి షట్టర్లు ఏర్పాటుచేయాల్సి ఉండగా సగానికి పైగా మాత్రమే అమర్చారు. చాలా వాటికి హ్యాండిళ్లు (నిర్వహణకు) ఏర్పాటుచేసినా అవి పనిచేయటం లేదు. వాటికి అవసరమైన హ్యాండిల్స్ రైతులే ఏర్పాటుచేసుకుని నిర్వహించుకుంటున్న పరిస్థితి ఉంది. దీని వల్ల రైతులు తమకు అవసరం ఉన్నపుడు నీరు తీసుకుపోతున్నా.. చాలాసార్లు వృథా అవుతుంది. అందువల్ల చివరిలో ఉన్నవారికి నీరు అందని పరిస్థితి.

70 శాతమే విడుదల

ప్రస్తుతం అధికారులు పొదుపుగా పేరుతో సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయడంలేదు. చాలా ప్రాంతాల్లో కాలువలు బలహీనంగా ఉండి ప్రవాహాన్ని తట్టుకునే పరిస్థితి లేక అన్ని కాలువలకు 70 శాతం మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు. ఉదాహరణకు ముక్త్యాల బ్రాంచి కెనాల్ నిర్దేశించిన (మిగతా 7లో)

వెంటాడుతున్న సిబ్బంది కొరత

కాలువల నిర్వహణకు తగినంతమంది సిబ్బంది లేరు. ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానాల్లో కొత్తవారిని నియమించలేదు. రైతులు ఎవరికి అవసరం ఉంటే వారే నిర్వహణ చేసుకుని నీటిని వదులుకునే పరిస్థితి ఏర్పడింది. ఎడమ కాలువ పరిధిలో మొత్తం 116 మేజర్లు ఉండగా.. మరో 300 మైనర్లు ఉన్నాయి. వీటి నిర్వహణకు సంబంధించి 160 మంది వరకు సిబ్బంది (ఎన్నెమ్మార్లతో కలిపి) ఉన్నారు. వీరిలో కొంతమంది సెలవులు పెడుతూ ఉద్యోగాలకు అడపాదడపా వస్తుంటారు. కొందరు కార్యాలయానికే పరిమితమవుతుంటారు. ఫలితంగా కాలువలను సింహభాగం రైతులే నిర్వహించుకుంటున్నారు. ఉదాహరణకు మట్టపల్లి మేజర్‌కు నీరు పోవాలంటే.. స్థానికంగా ఉన్న వారే నానాతంటాలు పడి నీటిని వదులుకుంటారు.


హుజూర్‌నగర్‌లో ఆత్మీయ సభలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు

బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ శివారులో కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి ఆయన రెండు నియోజకవర్గాల స్థాయి ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. - 11లో


సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా పాలనాధికారి సురేంద్రమోహన్. చిత్రంలో జేసీ సంజీవరెడ్డి, డీఆర్వో, ఆర్డీవో, తదితరులు

భక్తి తోడుగ.. నూతన వేడుక

జిల్లాలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గడిచిన ఏడాదికి వీడ్కోలు పలికి.. 2018కి స్వాగతం పలికారు. సోమవారం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకొన్నారు. మరోవైపు తాముకు నవ్వి నెరవేరి, అందరికీ శుభం కలగాలని కోరుతూ తొలి రోజు దైవదర్శనం చేసుకున్నారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాలు భక్తులతో పోటెత్తాయి.

– న్యూస్‌టుడే యంత్రాంగం

- ఛాయాచిత్రాలు 16లో..


సూర్యాపేట సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



- పత్తా లేని ఆహార సలహా సంఘాలు
- పర్యవేక్షణ లేక పెరుగుతున్న మోసాలు

సలహాలేవీ..? సూచనలెక్కడ..?

నల్గొండ కలెక్టరేట్, న్యూస్‌టుడే

సురక్షిత ఆహారం తీసుకోకపోవటం వల్ల సుమారు 200 రకాల జబ్బులు వస్తున్నట్లు కొన్ని సర్వేల్లో తేలింది. ప్రజల ఆరోగ్యంపై కల్తీ ఆహారం ప్రభావం అధికంగా ఉంటుంది. వినియోగదారులు అనేక విధాలుగా కల్తీల బారిన పడుతున్నారు. మోసాలకు గురవుతున్నారు. వీటిపై ప్రజలను చైతన్యపరచటంతో పాటు ప్రభుత్వ శాఖలు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించి సలహాలు ఇచ్చేందుకు ఆహార సలహా సంఘాలను సర్కారు ఏర్పాటు చేసింది. సంఘాల సభ్యులు ప్రతి మూడు నెలలకు ఒకసారి చర్చించి ప్రభుత్వ శాఖలకు సూచనలు, సలహాలు అందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైన ఆహార సలహా సంఘాలు(విజిలెన్స్ కమిటీలు) పత్తా లేకుండా పోయాయి. కొత్త జిల్లాల్లో ఇప్పటి వరకు వాటిని ఏర్పాటు చేయలేదు. ఫలితంగా కల్తీ వ్యాపారం జోరుగా సాగుతోంది.

పనితీరు ఇలా..

జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో ఆహార సలహా సంఘాలు పనిచేయనున్నాయి. జిల్లా (మిగతా 7లో)



మంద గమనం

గొర్రెల పంపిణీలో
ఉమ్మడి జిల్లా
లక్ష్యం 64,500 యూనిట్లు
పంపిణీ చేసింది 21,300 యూనిట్లు

భువనగిరి పట్టణం, న్యూస్‌టుడే

ఉపాధి అవకాశాలను పెంచి, డిమాండ్‌కు సరిపడా మాంసాన్ని ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలను పంపిణీ పథకం ఉమ్మడి నల్గొండ జిల్లాలో అడుగు ముందుకు, నాలుగడుగులు వెనకకు అన్న చందంగా సాగుతోంది. రెండేళ్లపాటు కొనసాగాల్సిన పథకం ఆరంభంలోనే లక్ష్యానికి దూరమవుతోంది. గొర్రెల లభ్యత, మేత, ఆరోగ్యం.. పథకం అమలుకు ప్రతిబంధకాలవుతున్నాయి. మార్చి 2018లోపు తొలి విడతలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 64,500 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిఉంది. ఇప్పటికి 21,300 యూనిట్లను మాత్రమే పంపిణీ చేశారు. మొదటి విడతలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులు కూడా జీవాల కోసం ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని (మిగతా 7లో)

ఉమ్మడి జిల్లాలో పథకం అమలు

జిల్లా	మార్చి 2018 లోపు పంపిణీ చేయాల్సిన యూనిట్లు	పంపిణీ చేసింది	సంఘాలు	సభ్యుల సంఖ్య (వేలల్లో)
నల్గొండ	32,000	12,000	563	60
సూర్యాపేట	16,500	3,300	315	33
యాదాద్రి భువనగిరి	16,000	6,000	324	33

తప్పిపోయిన బాలుడి అప్పగింత


బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అంగడిపేటకు తప్పిపోయి వచ్చిన బాలుడిని గుడిపల్లి పోలీసులు ఆదివారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సంఘటనకు సంబంధించి గుడిపల్లి ఎస్సై జి.శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామపంచాయతీ రాజ్యాతండాకు చెందిన ఎనిమిది సంవత్సరాల చిన్నారి సపావత్ చింటు ఆటోలో తప్పిపోయి అంగడిపేటకు వచ్చాడు. విషయాన్ని స్థానికులు వెంటనే తమకు తెలియజేయడంతో చిన్నారిని విచారించి అతని కుటుంబ సభ్యులను పిలిపించి వారికి అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట సిబ్బంది రాజు తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి ...

నార్కట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం నార్కట్‌పల్లి శివారులోని కామినేని ఆసుపత్రి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎం.యడవెల్లికి చెందిన పాశం కృష్ణరెడ్డి(65) ఆసుపత్రి సమీపంలో తన సొంత భూమి ఉండడంతో పనుల నిమిత్తం వెళ్తూ రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఆయన్ను కామినేని ఆసుపత్రికి తరలించగా చిక్సిత పొందుతూ మృతిచెందారు. మృతుడి కుమారుడు పాశం శంకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

బీబీనగర్, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి 163పై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానిక ఎస్సై సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం ఏదులాబాద్‌కు చెందిన గుమ్మడి ప్రశాంత్ (21) ఆదివారం రాత్రి భువనగిరి నుంచి బీబీనగర్ వైపు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. పూసాల గోదాము సమీపంలో వాటర్ ఫిల్టర్ ముందు హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు (టీఎస్03యూబి 2487) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పంచనామాచేసి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ప్రశాంత్ ఏదులాబాద్‌కు చెందిన గుమ్మడి సంజీవ, సునీత దంపతుల ఒక్కగానొక కుమారుడు. తమ కొడుకు మృతదేహాన్ని చూసి వారు విలపిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టించింది.

ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు: డీసీపీ

భువనగిరి నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగాయని డీసీపీ ఇ.రామచంద్రారెడ్డి సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17 ఠాణాల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించమన్నారు. జిల్లాలో గూడూరు, పంతంగి టోల్ ప్లాజాలు, నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించమన్నారు. భువనగిరి పట్టణంలో పలుచోట్ల స్పీడ్ కంట్రోల్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి సోమవారం తెల్లావారుజామున రెండుగంటల వరకు నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 57 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. యాదగిరిగుట్టలో కూడా సోమవారం భక్తుల రద్దీ దృష్టా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని డీసీపీ తెలిపారు.


గూడూరు టోల్ ప్లాజా వద్ద ఆదివారం రాత్రి వాహనదారులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96-00	96-00
రిటైల్	111-00	116-00
డ్రెస్డ్	155-00	168-00
స్కిన్‌లెస్	183-00	197-00

ఏళ్ల తరబడి ఎదురుచూపులు

● అంగన్‌వాడీ నియామకాలకు మోక్షమెప్పుడో? ● నాలుగేళ్లుగా ముందుకు సాగని ప్రక్రియ



నల్గొండ వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగాల భర్తీకి మోక్షం కలగడం లేదు. నాలుగేళ్లుగా నూతన నియమాకాలు చేపట్టడం లేదు. తెరాస అధికారంలోకి వచ్చాక ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వ ఉత్తర్వులూ జిల్లా అధికారులకు అందాయి.. కానీ నియమాకాల ప్రక్రియను చేపట్టడం లేదు. ఆశావహులు ఈ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు.

☛ ఆరు నెలలుగా ఐసీడీఎస్ ఉపాధ్యాయినుల నియమాకాల ప్రకటన వెలువడుతుందని ఆరు నెలలుగా అనేక మంది ఎదురుచూస్తున్నారు. కానీ ప్రకటన రాకపోవడంతో వారికి నిరాశే మిగులుతోంది. జిల్లాలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర కార్యాలయ అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన సూర్యాపేట జిల్లాలో ప్రకటన విడుదల చేశారు. అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ప్రాధాన్యమిలా..

- ❒ అంగన్వాడీ, మినీ అంగన్వాడీ ఉపాధ్యాయినులకు పదోతరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన 80శాతం మార్కులు.
- ❒ వితంతువు అయితే 5 మార్కులు.
- ❒ అనాథాశ్రమాల్లో ఉన్నట్లు ధ్రువపత్రం ఉంటే 10 మార్కులు.
- ❒ విధుల నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉండి దివ్యాంగురాలైతే 5 మార్కులు అదనంగా ఉంటాయి.

ఎంపిక కమిటీ ఇదే..

గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీ పోస్టులకు ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకునే ప్రక్రియను చేపట్టనున్నారు. అనంతరం అర్హత కలిగిన వారిని ఎంపిక చేయడానికి నలుగురితో జిల్లా ఎంపిక కమిటీ ఉంటుంది. కమిటీ ఛైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా మహిళ, పిల్లలు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి, సభ్యులుగా జిల్లా వైద్యాధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఉంటారు.

జిల్లాలో అంగన్‌వాడీ ఉపాధ్యాయినుల ఖాళీలు

నల్గొండ జిల్లాలో తొమ్మిది అంగన్‌వాడీ ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో 2,093 కేంద్రాలున్నాయి. గర్భిణులు, బాలింతలు 16,977 మంది, పిల్లలు 59,834 మంది ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో అంగన్వాడీ ఉపాధ్యాయినులు 49, మినీ అంగన్వాడీ ఉపాధ్యాయినులు 39, సహాయకులు 122 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రాజెక్టు	ఉపాధ్యాయినుల ఖాళీలు	సహాయకుల ఖాళీలు	మినీ అంగన్‌వాడీ ఉపాధ్యాయినుల ఖాళీలు
అనుముల	9	17	13
చింతపల్లి	3	11	--
నకిరేకల్	2	06	--
దేవరకొండ	7	11	02
కొండమల్లేపల్లి	11	19	06
దామరచర్ల	6	16	12
మునుగోడు	3	14	04
మిర్యాలగూడ	01	07	--
నల్గొండ	07	21	02

ఉన్నతాధికారుల ఆదేశాల కోసం చూస్తున్నాం..

: బి.పి.పుష్పలత, పీడీ, ఐసీడీఎస్, నల్గొండ



జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేశాం. ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నాం. వారి ఆమోదముద్ర పడగానే ప్రకటన జారీ చేస్తాం.

వీడిన హత్య మిస్టరీ

☛ ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య


విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు. వెనుక నిందితులు భారతి, శివ

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ పరిధి ఏపూరు తండాలో డిసెంబరు 28 అర్ధరాత్రి జరిగిన హత్య కేసులో నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భార్య, ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను సీఐ శివరాంరెడ్డి వెల్లడించారు. ఏపూరు తండాలో డిసెంబర్ 28 రాత్రి తండాకు చెందిన రమావత్ సోమ(33) హత్యకు గురైన సంగతి తెలిసిందే. భార్య ఒక్కతే హత్యకు పాల్పడిందనే అనుమానంతో సోమా బంధువులు మొదట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు భార్య భారతిని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. మృతుడు సోమా, కుమారుడు మహేష్‌తో కలిసి తండాలో జీవనం సాగిస్తున్న భారతి గత కొంత కాలంగా అదే తండాకు చెందిన వరుసకు బావ అయ్యే రమావత్ శివ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని గమనించిన సోమా పలుమార్లు భార్యను మందలించాడు. అయినప్పటికీ భారతి ప్రవర్తనలో మార్పు రాలేదు. వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భావించిన భారతి, అతన్ని హత్య చేసేందుకు నిర్ణయించుకుంది. ఈ క్రమంలో డిసెంబర్ 28 రాత్రి మద్యం మత్తులో ఉన్న సోమ భార్య, కుమారుడితో గొడవ పడి నిద్రపోయారు. ఇదే అదనుగా భావించిన భారతి ప్రియుడు శివకు ఫోన్ చేసి ఇంటికి రమ్మంది. సోమా, కుమారుడు మహేష్ నిద్రపోతుండగా, ఎలాంటి చప్పుడు లేకుండా భారతి, ప్రియుడు శివ ఇద్దరూ కలిసి హత్య చేశారు. మంచంపై నిద్రపోయిన సోమాను శివ గట్టిగా గొంతు నులమగా, భారతి భర్త సోమా ముఖంపై బొంతను వేసి ఊపిరి ఆడకుండా చేయడంతో సోమా అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసుల విచారణలో నిందితులు ఈ మేరకు నేరాన్ని అంగీకరించారు. నేరస్థులను పట్టుకోవడానికి కృషి చేసిన ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్, సైదులును సీఐ అభినందించారు. సమావేశంలో మల్లేపల్లి, గుడిపల్లి ఎస్సైలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్ఐ హన్మంతరావు, పీసీలు శ్రీనివాస్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: కోదాడలోని కట్టకొమ్ముగూడెం రోడ్‌లో నివాసముంటున్న ఓ వివాహిత ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురానికి చెందిన మొగిలిచర్ల శైలజ(22)కు మునగాల మండలం నర్సింహులగూడేనికి చెందిన శ్రీకాంత్‌తో 2012లో వివాహం జరిగింది. వీరికి కుమారుడు(4), కూతురు(2) ఉన్నారు. శ్రీకాంత్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం సాయంత్రం భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగొచ్చేసరికి శైలజ ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెందారు. ఈ విషయాన్ని బంధువులకు శ్రీకాంత్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. అనంతరం మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీకాంత్ తరచూ అనుమానిస్తుండడం వల్ల శైలజ ఆత్మహత్య చేసుకున్నారని.. ఈ ఘటన అనుమానాలకు తావిస్తుందని పట్టణ పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు.


శైలజ మృతదేహం

ఐదుగురిపై కేసు నమోదు

ఆలేరు, న్యూస్‌టుడే: ఆలేరులో ఆదివారం అర్ధరాత్రి ప్రార్థనాలయం ఆవరణలో జరిగిన గొడవ విషయమై అందిన ఫిర్యాదు మేరకు ఐదుగురు యువకులపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.నర్సింహులు సోమవారం రాత్రి చెప్పారు. మద్యం మత్తులో ఉన్న ఎన్.సందీప్, పి.సంతోష్, ఎస్.నవీన్, జి.లక్ష్మణ్, ఉదయ్‌లు గేటువద్ద వ్యక్తితో వాగ్వాదానికి దిగారని, అనంతరం ఆవరణలోకి వెళ్లి కుర్చీలను ధ్వంసం చేశారని చెప్పారు.

లారీ డ్రైవర్‌పై దాడి

రూ.40 వేలు అపహరణ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు లారీ డ్రైవర్‌పై దాడికి పాల్పడి రూ.40 వేలు అపహరించుకుపోయిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తర్వాత సూర్యాపేటలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటలోని 60 ఫీట్ల రోడ్డులో నివాసముంటున్న పత్తి మధుసూదన్ సొంత లారీ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఖమ్మం క్రాస్ రోడ్డు సమీపంలోని స్నేహ చికెన్ సెంటర్ వద్ద సర్వీసు రోడ్డుపై లారీని నిలిపి ఇంటికి వెళ్తుండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు మధుసూదన్‌పై దాడికి పాల్పడ్డారు. ఇటుకలతో తలపై దాడి చేసి గాయపర్చారు. అనంతరం అతని జేబులో ఉన్న రూ.40 వేలను తీసుకొని పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు సోమవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్సై డానియేల్‌కుమార్ మాట్లాడుతూ కేసు విచారిస్తున్నామని తెలిపారు. డబ్బులు అపహరించినట్లు నిర్ధారణ కాలేదని పేర్కొన్నారు.

జూనియర్స్.. అదుర్స్

- ఉత్కంఠగా స్ప్రైట్, ఈసీసీ పోటీలు
- నేటి నుంచి సెమీస్ పోరు

నల్గొండ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ పరిధి లోని స్వామిరామానందతీర్థ ఇంజినీరింగ్ కళాశాలలో నారాయణ విద్యాసంస్థల సహకారంతో 'ఈనాడు', స్ప్రైట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్' పోటీలు కొనసాగుతున్నాయి. సోమవారం జూనియర్స్ విభాగం మ్యాచ్‌లు అదుర్స్ అనిపించాయి. తొమ్మిదో రోజు మూడు మ్యాచ్‌లు సందడిగా సందడిగా కొనసాగాయి. మంగళవారం నుంచి సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో సెమీస్ పోరు మొదలుకానుంది.

జూనియర్స్ విభాగంలో సెమీస్‌కు చేరిన జట్లు ఇవే..

1) సూర్యాపేట శ్రీ నిధి జూనియర్ కళాశాల
2) కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల
3) మిర్యాలగూడ కేఎల్ఎన్ జూనియర్ కళాశాల
4) నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

ఈనాడు ఛాంపియన్స్ క్రికెట్ కప్ 2017

2వ తేదీ జరిగే మ్యాచ్‌ల వివరాలు

స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రౌండ్, ఎస్.ఎల్.బి.సి., సాగర్‌రోడ్, నల్గొండ.

సెమీఫైనల్స్ (జూనియర్స్)

ఉదయం 7.30 గంటలకు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నల్గొండ X కె.ఎల్.ఎన్. జూనియర్ కాలేజి, మిర్యాలగూడ.

ఉదయం 9.00 గంటలకు: అనురాగ్ పాలిటెక్నిక్ కాలేజి, కోదాడ X శ్రీనిధి జూనియర్ కాలేజి, సూర్యాపేట.

సెమీఫైనల్స్ (సీనియర్స్)

ఉదయం 11.00 గంటలకు: వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, భువనగిరి X శ్రీ సాయివికాస్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, కోదాడ.

మధ్యాహ్నం 1.00 గంటలకు: శాంతి నికేతన్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, మిర్యాలగూడ X ఎస్.ఎల్.ఎన్.ఎస్. డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, యాదగిరిగుట్ట.

- ప్రతి జట్టు సభ్యులు కళాశాల గుర్తింపు కార్డుతో పాటు పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకురావాలి.
- సేఫ్టీ గార్డులు, ప్యాడ్లు, బ్యాట్లు, హెల్మెట్లు అన్నీ ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- మ్యాచ్‌కు గంట ముందుగా టాస్ వేయబడును. కావున జట్లు గంట ముందుగా మైదానంలో ఉండాలి.
- పోటీల వివరాలను ఒకరోజు ముందే పత్రికలో ప్రచురిస్తాము. పాల్గొనే జట్ల క్రీడాకారులు గమనించగలరు.
- అభ్యంతరాలు ఏవైనా ఉంటే మ్యాచ్‌కు ముందే నివృత్తి చేసుకోగలరు.

మ్యాచ్‌కు వచ్చే ముందు ఈ నంబర్‌కు ఫోన్ చేసి రాగలరు. 7032726179

తొమ్మిదో రోజు పోటీల ఫలితాలు



41 పరుగులు చేసిన ఈశ్వర్

'శ్రీనిధి' విజయం

తొలి మ్యాచ్‌లో నల్గొండ ఆల్ఫా జూనియర్ కళాశాల, సూర్యాపేట శ్రీ నిధి జూనియర్ కళాశాల జట్లు తలపడగా శ్రీనిధి జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆల్ఫా కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 64 పరుగులు సాధించింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీ నిధి కళాశాల జట్టు 6.5 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. శ్రీ నిధి జట్టులోని ఈశ్వర్ 41 పరుగులతో సత్తా చాటాడు. సొహైల్ 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టు పరాజయానికి కారకుడయ్యాడు.



సూర్యాపేట శ్రీనిధి జూనియర్ కళాశాల జట్టు

'అనురాగ్' జయహో

రెండో మ్యాచ్‌లో కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు, దేవరకొండ టీఎస్ మోడల్ కళాశాల జట్టు తలపడగా అనురాగ్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనురాగ్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 95 పరుగులు చేసింది. వికాస్ 37 పరుగులు, సాయిప్రసాద్ 22 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన టీఎస్ మోడల్ కళాశాల జట్టు కేవలం 44 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.



కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

'కేఎల్ఎన్' జయకేతనం

మూడో మ్యాచ్‌లో మిర్యాలగూడ కేఎల్ఎన్ కళాశాల జట్టు, నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్లు తలపడగా కేఎల్ఎన్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేఎల్ఎన్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 75 పరుగులు సాధించింది. లింగరాజు 26 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు కేవలం 52 పరుగులకే పరిమితమైంది.



మిర్యాలగూడ కేఎల్ఎన్ కళాశాల జట్టు

కాంగ్రెస్‌లో ఇన్‌ఛార్జుల వ్యవస్థ లేదు

నయీం కేసుల నిగ్గుతేల్చాలి: ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీలో ఇన్‌ఛార్జుల వ్యవస్థ లేదు. అది కేవలం పీసీసీ చీఫ్ ఉత్తమ్ సృష్టి. ఆ నియామకాలు చెల్లవు. ఎక్కడైనా ఆయా అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయిన వారే బాధ్యులుగా ఉంటారు. భవిష్యత్‌లో మునుగోడుతో పాటు ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల నుంచి పోటీ చేయాలని ఒత్తిడి వస్తోంది. నేను ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది అధిష్టానం నిర్ణయిస్తుంది. ఆ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తా.. 2019 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవడమే తన లక్ష్యమని శాసనమండలి సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఉగాది తరువాత పార్టీలో పెనుమార్పులు వస్తాయని, భువనగిరి లోక్‌సభ నియోజవర్గ పరిధిలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే.. మచ్చలేని నాయకులకు సీట్లు వస్తాయని అన్నారు. కోమటిరెడ్డి సోదరుల నాయకత్వంపై నమ్మకంతో పార్టీ పగ్గాలు అప్పగిస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని, పాదయాత్ర చేసి వచ్చే ఎన్నికల్లో యువ సారథి రాహుల్ నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తెస్తామని పునరుద్ఘాటించారు. మునుగోడు నుంచి పోటీ చేస్తున్నారా అని విలేకరులు అడగ్గా.. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చనిపోయాక అక్కడ కార్యకర్తలకు నాయకత్వం లేకుండా పోవడంతో వారు తనను సంప్రదించారని చెప్పారు. తాను వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చాన్నారు. ఎంపీగా, గ్రామ స్థాయి నుంచి పనిచేసి అన్ని వర్గాలతో సత్సంబంధాలు ఉండటంతో భువనగిరి, ఆలేరు పలు నియోజకవర్గాలతో పాటు ఎంపీ స్థానానికి కూడా పోటీ చేయాలని ఒత్తిడి వస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. మునుగోడు, భువనగిరి ఇన్‌ఛార్జి నియామకాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌లో ఈ సంస్కృతి లేదని, పీసీసీ అధ్యక్షుడు తనకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకున్నారన్నారు. వారిని తాము గుర్తించడంలేదని.. పార్టీ శ్రేణులు కూడా వారిని అనుసరించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్సీ తెలిపారు. ఆలేరు గూర్చి ప్రస్తావిస్తూ పోలీస్ కేసులు, మోసాలకు పాల్పడిన వారికి టికెట్లు రావని, బీసీ ఉన్నచోట మరో మంచి బీసీకి టికెట్టు ఇస్తామన్నారు. గ్రూపులను ఎవరూ ప్రోత్సహించినా ఊరుకోమని, సర్వే చేసి ఉగాది తరువాత గెలిచే సత్తా ఉన్నవారి పేర్ల ప్రకటిస్తామన్నారు.



మాట్లాడుతున్న శాసనమండలి సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

24గంటల కరెంట్‌తో ప్రయోజనం లేదు

ప్రభుత్వం సోమవారం నుంచి అమలు చేస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాతో పేద రైతులకు ప్రయోజనం లేదని, భూస్వాములకు మాత్రం మేలు జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో భూగర్భజలాలు అడుగంటడంతోపాటు చిన్న సన్నకారు రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రశంసిస్తే తప్పులేదన్నారు. యదాద్రి పుణ్యక్షేత్ర అభివృద్ధిని మెచ్చుకుంటున్నామని అదే సమయంలో నిమ్స్‌లో పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులో తేవకపోడంపై ఆందోళనకు సిద్ధమవుతున్నామన్నారు. నయీం కేసును పూర్తిగా బలహీనపరుస్తున్నారని, ఆయనతో అంటకాగిన అధికారులు, ప్రజాప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, పన్నాల రామాంజనేయులుగౌడ్, అండెం సంజీవరెడ్డి, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

కొత్త లక్ష్యాలతో ప్రజల ముంగిటకు: కలెక్టర్

ప్రజలకు సత్వర సేవలే లక్ష్యం కావాలి

భువనగిరి, న్యూస్‌టుడే: సరికొత్త ప్రణాళికలను ఆవిష్కరిస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు ప్రజలకు సత్వరమే అందించే లక్ష్యంతో నూతన ఏడాదిలో ముందడుగు వేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అధికారులకు ఉద్బోధించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గడిచిన ఏడాది అనుభవాలను పాఠాలుగా మల్చుకుని వినూత్న ఆలోచనలతో జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తూ అగ్రస్థానంలో నిలిపేందుకు చేయూతనివ్వాలని ఆమె కోరారు. కొత్త జిల్లాల ఫలాలు ప్రజలకు అందినపుడే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకల జోష్‌ను అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లోనూ కొనసాగిస్తేనే అనుకున్న ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల శుద్ధీకరణలో వీఆర్‌వో నుంచి జేసీ వరకూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేశారని ఆమె అభినందించారు. మిషన్ భగీరథ ద్వారా త్వరలోనే ఇంటింటికి గోదావరి జలాలు అందనున్నాయని, సాగునీరు అందించే కాళేశ్వరం భూసేకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. జట్టులోని సభ్యుల సహకారం లేకుండా సారథి ముందుకు సాగలేడంటూ అధికారులంతా సమన్వయంతో చేయూతనిస్తేనే జిల్లాకు పేరు ప్రఖ్యాతలు వస్తాయని సూచించారు. సంయుక్త కలెక్టర్ రవి గుగ్లోతు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కృషిచేస్తేనే ఆశించిన ఫలితాలు నిర్దేశిత సమయంలో సాధిస్తామన్నారు. ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా దస్త్రాల శుద్ధీకరణ పూర్తిచేయడం జిల్లాకే గర్వకారణమన్నారు. భూ దస్త్రాలలకు సంబంధించి పబ్లిక్ డాక్యుమెంట్ రూపొందించే క్రమంలో కలిసికట్టుగా పనిచేసి పేదరైతులకు అండగా నిలవాలన్నారు. డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, భువనగిరి ఆర్డీవో భూపాల్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్ జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్, పక్కన జేసీ రవి, డీఆర్‌వో, తదితరులు

హుజూర్‌నగర్

సంక్షోభంలో వ్యవసాయ రంగం

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అందక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. 24 గంటల విద్యుత్తు సరఫరా వల్ల భూగర్భ జల మట్టం తగ్గే అవకాశముందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, ముళ్ల జానయ్య, అమరారపు సైదులు, శ్రీను, ఆనందం, నాగయ్య పాల్గొన్నారు.

దాతల విరాళంతో ఆలయ నిర్మాణం

నడిగూడెం, న్యూస్‌టుడే: భక్తులు, దాతల విరాళాలతో నడిగూడెంలో రూ.30 లక్షల వ్యయంతో కోదండ రామాలయం నిర్మితమవుతోంది. నిర్మాణ పనులు పూర్తి చేసుకుని త్వరలో విగ్రహ ప్రతిష్ఠకు సిద్ధమవుతోంది. గతంలో నడిగూడెం రాజా నిర్మించిన మందిరంలో స్థానికులు జిల్లా కాంతయ్య, కేశవయ్య విరాళంతో విగ్రహాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి స్థానికులు మందిరాన్ని నిర్వహిస్తున్నారు. పాత మందిరం నిర్మాణ పనులకు కాలం చెల్లడంతో భక్తులు విరాళాలతో దేవాలయ పునఃనిర్మాణ పనులు చేపట్టారు. గత మార్చిలో పనులకు శంకుస్థాపన చేశారు.

సంక్షిప్త వార్తలు

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ఆవరణలో మట్టిపోయించి చదును చేసి పిల్లలకు ఆట స్థలం ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

గడ్డిపల్లి: గ్రామ పంచాయతీ ఆవాసం మర్రికుంటలో మురుగుకాల్వలు నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్తగూడెం: గ్రామం నుంచి కొత్తూరు మీదుగా తారు రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు నిరంతర ఉచిత విద్యుత్తు సరఫరా చేయటం హర్షణీయమని కార్మిక సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేపల్లి మధుసూదన్‌రావు, పోతుల రమేష్‌బాబు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మయ్య, గిరిధర్, దొడ్డారపు జగదీష్, భూతం వెంకన్న, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే:

చిల్లేపల్లి: పాఠశాల ఎదుట మురుగు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పెంచికల్‌దిన్నె: విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణ ప్రదేశంలో నీరు ప్రవహించి రోడ్డు గుంతలమయంగా మారింది.

దిర్శించర్ల: పంచాయతీ పరిధిలో అనుసంధాన రోడ్డు అధ్వానంగా మారాయని స్థానికులు చెబుతున్నారు.

ఫత్తేపురం: పంచాయతీ పరిధిలోని కాలనీల్లో మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ సమాచారం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ వెంకటేశ్వర ఇండేన్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం గరిడేపల్లి, పెంచికల్‌దిన్నె, మేళ్లచెరువు, వేపలమాదారం, తమ్మారం, పెదవీడు, హుజూర్‌నగర్ నగర పంచాయతీలో గ్యాస్ సరఫరా జరుగును.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: టమాటా: 10, దోసకాయ: 30, దొండకాయ: 30, బెండకాయ: 40, కాకరకాయ: 30, గోకరకాయ: 40, బీరకాయ: 60, వంకాయ: 30, ఆలుగడ్డ: 30, చామగడ్డ: 40, క్యాబేజి: 30, కీరా: 30, క్యారెట్: 60, బీట్‌రూట్: 60, క్యాప్సికం: 60, పచ్చిమిర్చి: 40.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: టమాటా 10, ఆలుగడ్డ 20, దోసకాయ 20, బెండకాయ 30, వంకాయ 30, దొండకాయ 30, చిక్కుళ్లు 60, కాకరకాయ 40, క్యాబేజీ 40, కీరా 40, చామగడ్డ 40, గోకరకాయ 40, పచ్చిమిర్చి 30, బీట్‌రూట్ 50, క్యాప్సికం 60, క్యారెట్ 50.

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** ఎంసీఏ **సాయిబాబా:** 2 కంట్రీస్ **నేరేడుచర్ల:** **వెంకట్రామ:** ఎంసీఏ

ధనుర్మాస వేడుకలు

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవ వేడుకల్లో భాగంగా మేళ్లచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తోమాల సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. రాత్రి భజనలు, కోలాటాలతో సందడి చేశారు. పూజారులు సురేష్, మోహనకృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడతలో 60% ..

పూర్తికావొచ్చిన యాసంగి నాట్లు

మార్చి చివరిలో నీటి అవసరం తగ్గనుందని అధికారుల అంచనా

రెండో విడతలో 20%



గరిడేపల్లిలో నాట్లు వేస్తున్న కూలీలు

గరిడేపల్లి, న్యూస్‌టుడే: సాగర్ ఎడమ కాల్వ పరిధిలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టిన యాసంగి నాట్లు పూర్తికావొచ్చాయి. మొదటి విడతలో 60 శాతం నాట్లు పూర్తికాగా, రెండో విడత నీటి విడుదలతో మరో 20 శాతం పూర్తయ్యాయి. కాల్వ చివరి ప్రాంతం మినహా దాదాపు ఈ నెల 5 నాటికి వరినాట్లు పూర్తవుతాయి. డిసెంబర్ చివరి నాటికి 80 శాతం నాట్లు పూర్తికావడంతో మార్చి చివరిలో నీటి అవసరం తగ్గనుందని ఎన్నెస్పీ అధికారులు భావిస్తున్నారు. మొదటి విడత సమయంలో మూడు రోజులు నిలిపివేయడం వల్ల నాట్లు ఆలస్యం అయ్యాయి. లేదంటే ఈపాటికే పూర్తికావాల్సి ఉందని రైతులు చెబుతున్నారు.

ముందుగా నార్లు పోసుకున్న రైతులు..

యాసంగి నీటి విడుదల ప్రకటనతో రైతులు నాట్లకు ఉపక్రమించారు. డిసెంబర్ 10 నుంచి నీరు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో ముందుగా నార్లు పోసుకున్న రైతులు నీరు రాగానే నాట్లు వేశారు. మొదటి విడత 12 రోజుల పాటు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించినా రైతుల విన్నపాలతో మరో మూడు రోజులు అదనంగా నీరిచ్చారు.

రెండో విడతలో మళ్లీ మొదలు

ఎడమ కాల్వ పరిధిలోని మేజర్లు, మైనర్లకు రెండో విడత నీటిని డిసెంబర్ 29 నుంచి విడుదల చేశారు. ప్రధాన కాల్వకు సాగర్‌లో 28న విడుదల చేసినా మేజర్లకు చేరే సరికి 29 మధ్యాహ్నం అయింది. మునగాల వరకు హెడ్‌అప్ అయిన తర్వాత మేజర్లకు నీరు విడుదల చేశారు. దీంతో 25 నుంచి నాలుగు రోజుల పాటు నీరు లేకపోవడంతో దమ్ము చేసిన పొలాలు ఆరిపోయాయి. తిరిగి దుక్కులు తడిసి మళ్లీ దమ్ములు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దున్నడంలోనూ ట్రాక్టర్లకు బాగా లోడు పడుతుండటంతో ఇబ్బంది ఏర్పడింది. దీంతో నాట్లు ఆలస్యమవుతున్నాయి. నిరంతరాయంగా ఇప్పటి వరకు నీరు విడుదల చేస్తే దాదాపు 95 శాతం నాట్లు పూర్తయ్యేవి. దమ్ములు చేసి తీరా నాటు వేసే సమయానికి అనుకోకుండా నీరు నిలుపుదల చేయడంతో రైతులు చాలామంది ఇబ్బంది పడ్డారు. అప్పటికే పీకిన కొన్ని నార్లు ఎర్రబడ్డాయి. కొన్ని ఎండిపోయాయి.

బోర్లు, బావుల కింద

ఖరీఫ్‌లో స్వల్పకాలిక వరి వంగడాలు సాగు చేసిన రైతులు నవంబర్ చివరి నాటికే నార్లు పోసుకుని నాట్లకు సిద్ధమయ్యారు. ఈసారి యాసంగి నాట్లు నవంబర్‌లోనే ప్రారంభమయ్యాయి. డిసెంబర్ మొదటి వారంలో ముమ్మరంగా నాట్లు వేశారు. 30 శాతం నాట్లు విద్యుత్తు మోటార్ల ఆధారంగానే సాగాయి. చెరువుల కింద మరో 10 శాతం నాట్లు వేశారు. రైతులు తమ బోర్లు, బావుల ఆధారంతో నాట్లు పూర్తిచేసుకుని సాగర్ నీరు రాగానే మిగతా భూములకు నీరు పెట్టి దమ్ములు చేసుకున్నారు.

వేధించిన కూలీల కొరత

ఆయకట్టులో ఒక్కసారిగా నీరు రావడంతో కూలీల కొరత తీవ్రమైంది. దుక్కులన్నీ ఒక్కసారే తడవడం.. నార్లు సైతం అందరూ దాదాపు డిసెంబర్ మొదటి వారంలోనే పోయడంతో కూలీలకు ఇబ్బంది వచ్చింది. కూలీల సంఖ్య ఏటేటా తగ్గుతోంది. పాత తరం వారే తప్ప కొత్తవారు నాట్లకు, వ్యవసాయ పనులకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. ముందుగా నాట్లు పూర్తయిన గ్రామాల నుంచి కూలీలను కొంత మంది రైతులు రప్పించుకున్నారు. ప్రస్తుతం పెన్‌పహాడ్ మండలం నుంచి



నాటుకు సిద్ధం చేస్తున్న దుక్కి

రోజూ 100 మంది కూలీలు వచ్చి నాట్లు వేస్తున్నారు. గానుగబండ తదితర ప్రాంతాలలో నాట్లు పూర్తవడంతో కూలీలు నేరేడుచర్ల, మిర్యాలగూడ, హుజూర్‌నగర్ మండలాలకు తరలివెళ్తున్నారు.

సన్న రకాలకే ప్రాధాన్యం

ఆయకట్టులో దాదాపు 80 శాతం మంది సన్న రకాల సాగుకే మొగ్గుచూపారు. నియోజకవర్గంలో రెండు, మూడు రకాల స్వల్పకాలిక వంగడాలనే ఎక్కువగా సాగుచేశారు. చింటు, హెచ్‌ఎంటీ వంటి 120-125 రోజుల్లో చేతికి వచ్చే వంగడాలను సాగుచేశారు. నవంబర్‌లో నాటు వేసిన పొలాలు మార్చి మొదటి వారంలో కోతకు రానున్నాయి. డిసెంబర్ చివరి నాటికి నాట్లు వేసుకున్న పొలాలు మార్చి చివరి నాటికి పంట చేతికి వస్తుందని అంచనా. అప్పుడు నీటి అవసరం తగ్గుతుందని ఎన్నెస్పీ అధికారులు చెబుతున్నారు. మార్చి నెల అత్యంత కీలకమని భావిస్తున్నారు. గతంలో డిసెంబర్ చివరి వారంలో నీరు విడుదల చేస్తే ఏప్రిల్ 15 వరకు కోతకు వచ్చి ఆలస్యమయ్యేవి. ఈసారి ముందుగానే నీరు విడుదల చేయడంతో త్వరగానే వ్యవసాయ పనులు పూర్తికానున్నాయి.

కాలమానిని ఆవిష్కరణ




హుజూర్‌నగర్‌లో కాలమానిని ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: టీఎస్‌యూటీఎఫ్ కాలమానిని సోమవారం హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. సమాఖ్య జిల్లా కార్యదర్శి చెన్నా సైదులు, భాస్కర్‌రెడ్డి, గోవిందు శ్రీను, చంద్రశేఖర్, దామోదర్, శ్రీనివాసరెడ్డి, జగదీష్, లక్ష్మీకాంత్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: నేరేడుచర్లలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర కాలమానిని ఆ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. బి.వెంకటనర్సయ్య, బి.సైదులునాయక్, ఎన్.సాంబయ్య, ఆర్.శీనయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు. గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు కుక్కడపు సైదులుగౌడ్, కొండ వెంకటేశ్వర్లుగౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, అంజయ్య, నాగేశ్వరరావు, బుడిగె చంద్రయ్య, పోలగాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం..

మఠంపల్లి, న్యూస్‌టుడే: సుదీర్ఘకాలంగా ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ శుభోదయ యువజన సంఘం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని సర్పంచి ఆదూరి స్రవంతి అన్నారు. సోమవారం మఠంపల్లిలో జరిగిన స్థానిక శుభోదయ యువజన సంఘం రజతోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. 1992లో అప్పటి శుభవార్త దేవాలయ విచారణ గురువు ఫాదర్ అల్లం మర్రెడ్డి ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. 25 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ గ్రామస్థుల ప్రశంసలందుకుంటున్న యువజన సంఘం సభ్యులు గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి నృత్య పోటీలకు మంచి స్పందన లభించింది. జూనియర్, సీనియర్ విభాగాల్లో 25 బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. విచారణ గురువు ఫాదర్ మార్టిన్ పసల, ప్రధానోపాధ్యాయిని సిస్టర్ బాలసుందరి, పీఏసీఎస్ ఛైర్మన్ జి.ఎలియాస్‌రెడ్డి, జి.జైపాల్‌రెడ్డి, కె.రంజిత్‌రెడ్డి, ఎ.సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా బీవీ రామారావు, ఎస్.భవాని వ్యవహరించారు. ఫలితాలు వెలువడాల్సి ఉంది.



మఠంపల్లిలో జరిగిన నృత్య పోటీల్లో అలరించిన చిన్నారులు

ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చాలి



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న రంగాచారి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఐకాస కన్వీనర్ రంగాచారి కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐకాస నియోజకవర్గ కన్వీనర్ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. మేకల నాగేశ్వరరావు, కేఎల్ఎన్ రావు, కంబాల శ్రీనివాస్, దొడ్డా నరసింహారావు, హనుమంతరావు, కాకి అజయ్, పీవీ దుర్గాప్రసాద్, బిక్షం, చందర్‌రావు, విజయ్, మన్నెం నాగేశ్వరరావు, కోల రంగయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్

కుర్చీల బహూకరణ

మంచ్యాతండా(మఠంపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మంచ్యాతండాలోని బాప్టిస్ట్, కల్విరిక మిషన్ చర్చిలకు అదే గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ రూ.4వేలు విలువైన 10 కుర్చీలను సోమవారం సంబంధిత చర్చిల పాస్టర్లు ఎస్.మంగ్యా, ఎస్.హట్యాకు అందజేశారు. కార్యక్రమంలో కిషన్, రాయసెల్, కోట్య, రెడ్యానాయక్, గోపా, సక్రియ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో కేకు కోస్తున్న బీసీ సంఘం నాయకులు



హుజూర్‌నగర్‌లో కేకు కోస్తున్న నగర పంచాయతీ అధ్యక్షుడు దొంతగాని



కీతవారిగూడెంలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నూతన సంవత్సర వేడుకలు

మఠంపల్లి, న్యూస్‌టుడే: మట్టపల్లి లక్ష్మీనృసింహుడిని మిర్యాలగూడ 8వ అడిషినల్ సెషన్స్ జడ్జి అజితసింహారావు సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చనల అనంతరం పూజారులు క్షేత్ర చరిత్రను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నృసింహుని దర్శనానికి ముందు ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈవో జి.కొండారెడ్డి ఆలయ మర్యాదలతో అదనపు న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు. అర్చనలు పూర్తయ్యాక గోదాదేవి సన్నిధిలో స్వామివారి శేషవస్త్రాలు బహూకరించి ఆశీర్వచనాలు అందజేశారు.

ఆలయంలో భక్తుల రద్దీ.. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడంతో ఉదయం నుంచే స్తంభోద్భవుని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. మధ్యాహ్నం వరకు క్యూలైన్లలో రద్దీ నెలకొంది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఉదయం ఆండాళ్‌దేవికి తిరుప్పావై సేవలు, కుంకుమార్చనలు నిర్వహించారు. నిత్యహోమాలు ముగిశాక భక్తుల ఆర్జిత సేవలతో పాటు సహస్రనామార్చనలు, శ్రీస్వామి కల్యాణోత్సం జరిగాయి. అర్చకులు లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, బదరీనారాయణాచార్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నగర పంచాయతీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కేకు కోశారు. కమిషనర్ నరసింహ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి కాసోజు శంకరమ్మ నివాసంలో నూతన సంవత్సర సంబురాలు జరిగాయి. ఆమె కేకు కోశారు.

పాలకవీడు గ్రామీణం: టీఎన్జీవో సభ్యుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆసంఘం నేరేడుచర్ల యూనిట్ అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ సురేంద్రమోహన్, జేసీ సంజీవరెడ్డి, డీఆర్వో యాదిరెడ్డి, ఆర్డీవో మోహన్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జానీమియా, శంకర్‌గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకొన్నారు ఉదయం ఆలయాల్లో పూజలు చేశారు. కీతవారిగూడెం శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజారి రాయపోలు శ్రీరామయ్యశర్మ, గరిడేపల్లిలో కొంపెల్లి కృష్ణశాస్త్రి అభిషేకాలు, అర్చనలు చేయించారు.

హుజూర్‌నగర్ గ్రామీణం: స్థానిక గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కుంట సైదులు, అధికారి మండవ వీరస్వామి, అన్నపురెడ్డి కనకారెడ్డి, విజయశ్రీ, ఉపేందర్, రామలింగయ్య, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. కేకు కోశారు. సంఘం మండల అధ్యక్షుడు ధేనుమకొండ రామరాజు, పచ్చిపాల శ్రీనివాసరావు, గుండా శ్రీను, వెంకటేశ్వర్లు, శేఖర్, వనం రమేష్, పున్నా వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రఫీ, బాబా పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్లలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద ఎస్సై కె.నరేష్ కేకు కోశారు. కొణతం చిన్న వెంకటరెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, మారయ్య, రాజేష్, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అంజలి స్కూల్‌లో విద్యార్థులు ఆడిపాడారు.

హుజూర్‌నగర్: కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

హుజూర్‌నగర్: నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా హుజూర్‌నగర్ కరాటే ఫెడరేషన్ ఆఫ్ శోటాకాన్ సంస్థకు చెందిన విద్యార్థులు సోమవారం ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రింగ్‌ఫైట్, రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి, కరాటే మాస్టర్లు రఘురాం, యాదగిరి, వెంకటాచారి, పచ్చిపాల ఉపేందర్, దుండిగల నారాయణ, మున్నా పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ గ్రామీణం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని తిలక్‌నగర్ సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో బాలురకు కబడ్డీ, క్యారమ్స్, మహిళలకు ముగ్గుల పోటీలు, తాడు లాగడం పోటీలను నిర్వహించారు. పాస్టర్ జెర్మియా, నిర్మలకుమారి పాల్గొన్నారు.

బూరుగడ్డ(హుజూర్‌నగర్ గ్రామీణం): గ్రామంలోని ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయం, నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయాల్లో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు, శ్రీనివాసాచార్యులు, హరీషాచార్యులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు: నూతన సంవత్సర వేడుకలను మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారుజామునుంచే ప్రజలు ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. మిర్యాలగూడ 8వ అడిషినల్ సెషన్స్ జడ్జి అజితసింహారావు కుటుంబ సమేతంగా మేళ్లచెరువులోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ మేనేజరు సత్యనారాయణ, ఛైర్మన్ త్రిపురం నర్సింహారెడ్డి జడ్జిని సన్మానించారు. ధర్మకర్తలు రాముడు, కోటేశ్వరమ్మ, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ తదితరులు పాల్గొన్నారు.



మట్టపల్లి ఆలయంలో న్యాయమూర్తి అజిత్‌సింహారావు దంపతులకు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు



నేరేడుచర్లలో కేకు కోస్తున్న ఎస్సై నరేష్



నేరేడుచర్ల అంజలి స్కూల్‌లో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



హుజూర్‌నగర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తెరాసలో చేరిక

అడ్లూరు (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలంతా తెరాస వైపు ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యురాలు కాసోజు శంకరమ్మ అన్నారు. సోమవారం చింతలపాలెం మండలం అడ్లూరు పునరావాస కేంద్రంలో పింగళి వీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. జెండాను ఎగరవేశారు. ఎంపీపీ భూక్యా జామా, పాలేటి రామారావు, గాదె వీరారెడ్డి, భూక్యా చోక్లానాయక్, సైదా, ఏలేటి నర్సింహారావు, శివారెడ్డి, పింగళి గోపిరెడ్డి, గాయం శేషిరెడ్డి, జెట్టి రామాంజనేయరెడ్డి, నాగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అడ్లూరులో తెరాస జెండా దిమ్మెను ఆవిష్కరిస్తున్న శంకరమ్మ

అసంపూర్తి భవనాలకు అదనంగా నిధులు

❖ నియోజకవర్గానికి రూ.27లక్షలు మంజూరు ❖ నిలిచిపోయిన పనులకు మోక్షం



రామచంద్రాపురంతండాలో నిధుల కొరతతో అసంపూర్తిగా పంచాయతీ భవనం

మఠంపల్లి, న్యూస్‌టుడే: నిధులు చాలక నిలిచిపోయిన పంచాయతీ భవనాల నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 2016లో 9 గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మించేందుకు రూ.1.17 కోట్లు మంజూరయ్యాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ.13లక్షలు కేటాయిస్తూ రెండు హాళ్లు, రెండు గదులతో కార్యాలయాలు పూర్తిచేసేలా అదే సంవత్సరం జూన్‌లో పనులు ప్రారంభించారు. మఠంపల్లి మండలంలోని వరదాపురం, రామచంద్రాపురం తండా, ఉమ్మడి మేళ్లచెరువు మండలంలోని రామాపురం, చింతలపాలెం, దొండపాడు, గరిడేపల్లి మండలంలోని సర్వారం, హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం, బూరుగడ్డ, అమరవరం గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు మంజూరైన నూతన భవనాలకు స్లాబ్, ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేశారు. బండ పరుపు, విద్యుత్తు, శౌచాలయాలు, రంగుల వంటి పనులు పూర్తి చేసేందుకు నిధులు చాలక గుత్తేదారులు అసంపూర్తిగా వదిలేశారు. ఒక్కో భవనానికి మరో రూ.3లక్షలు అదనంగా మంజూరు చేస్తే తప్ప భవనాలు పూర్తికాని పరిస్థితి నెలకొనడంతో ఈ మేరకు సంబంధితశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. అవసరమైన నిధులు ప్రభుత్వం కేటాయించడంతో త్వరలో భవన నిర్మాణాలు పూర్తికానున్నాయి. పాలకవీడు మండలంలోని గుండ్లపహాడ్‌లో పంచాయతీ భవనం నిర్మించేందుకు 2016లోనే రూ.13లక్షలు మంజూరైనా ఈ గ్రామం పేరు గుండ్లపల్లిగా తప్పు పడడడంతో ఇప్పటివరకు ఇక్కడ పనులు ప్రారంభించలేదు. సర్పంచి అధికారుల దృష్టికి ఈ విషయాన్ని పలుమార్లు తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. 16 నెలలుగా ఓ చిన్న పాటి తప్పును అధికారులు సవరించలేకపోవడంతో పంచాయతీ కార్యాలయానికి భవనం సమకూరని పరిస్థితి ఏర్పడింది.

జీవో విడుదలైంది..:

ప్రవీణ్‌కుమార్ డీఈఈ, పీఆర్

అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. బండలు పరచడం, విద్యుత్తు, నీటివసతి, రంగులు తదితర పనుల కోసం ఒక్కో భవనానికి రూ.3లక్షలు అదనంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. త్వరలోనే మిగిలిపోయిన పనులను పూర్తిచేసి భవనాలను అందుబాటులోకి తెస్తాం.

నిత్యరాబడి

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఖజానాలో సోమవారం వివిధ విభాగాల ద్వారా రూ.33,40,414 నిత్యరాబడి పద్దు కింద జమయ్యాయని దేవస్థానం ఈవో ఎన్.గీత తెలిపారు. ఈ రాబడిలో ప్రధాన పూజలతో రూ.31,916 ప్రత్యేక దర్శనాలతో రూ.11,99,100, వ్రతాలతో రూ.50,000, కల్యాణకట్టతో రూ.34,000, అద్దె గదులతో రూ.72,190, శాశ్వత పూజలు రూ.17,232, అన్నప్రసాదంతో రూ.30,758, ప్రసాదాల విక్రయంతో రూ.15,73,740 మిగతావి వివిధ విభాగాల ద్వారా చేకూరాయని ఈవో వివరించారు.

భక్తులకు స్వామి ఆశీస్సులు

- ❖ ఏడాదంతా శుభం కలగాలని పూజలు
- ❖ యాదాద్రిలో మధ్యాహ్నం నుంచి పోటెత్తిన భక్తులు



బాలాలయం చెంత దర్శనానికి వేచి ఉన్న భక్తులు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: ఏడాదంతా ఇక్కట్లులేని జీవనం కొనసాగేలా తన దరికి చేరి విశ్వసించిన భక్తజనులను భక్తవత్సలుడు ఆశీర్వదించారు. నమ్మితే చాలు వెన్నంటి ఉంటానంటూ స్తంభోద్భవుడు అభయమిచ్చారు. 2018 సంవత్సరారంభం రోజైన సోమవారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనులతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. నూతన ఆంగ్ల సంవత్సరం మొదటిరోజు క్షేత్ర సందర్శన చేసి ఇష్టదేవుడి కృప పొందాలన్న ఆశయంతో వచ్చిన భక్తుల్లో అధికంగా జంటనగరవాసులే. ఆదివారం రాత్రి నుంచి భక్తులు వచ్చారు. 2017కు వీడ్కోలు పలికారు. ముందస్తు ప్రకటించినట్లు సోమవారం వేకువజాము నుంచే ఆలయ కార్యక్రమాలను చేపట్టారు.

మధ్యాహ్నం నుంచే..

ఉదయాన భక్తుల రద్దీ అసాధారణంగానే ఉంది. మధ్యాహ్నం నుంచి ఊహకందని రీతిలో భక్తుల సంఖ్య పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు పోటెత్తాయి. దర్శనవరుస సముదాయాలు, మండపాలు కిక్కిరిసిపోయాయి. దీంతో భక్తులకు ఎలా వెళ్లాలో తెలియని పరిస్థితులు ఏర్పడింది. ప్రత్యేక దర్శనం కోసం వేచిఉన్న భక్తులతో ఆలయ వీధులు నిండిపోయాయి. పిల్లాపాపలు ఆయాసానికి లోనయ్యారు. ప్రసాదాల్లకై గంటలకొద్దీ వేచి ఉండాల్సి వచ్చింది. పులిహోర ప్రసాదానికి భక్తులు తోపులాడుకున్నారు. లడ్డూ ప్రసాదాలకని కౌంటర్ల చెంత బారులుతీరి కనిపించారు. బాలాలయంలో దైవదర్శనాలు త్వరితగతిన జరిగేందుకు ఆలయ ఈవో గీత అక్కడే తిష్ఠవేసి శీఘ్ర దర్శనాలను కొనసాగించారు.

జనవరి 1 సందర్భంగా ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బస్వరాజు సారయ్య స్వామిని దర్శించి పూజలు జరిపారు.

నల్లనయ్యగా నరసింహుడు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: పంచనారసింహుడి క్షేత్రంలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం బాలాలయంలో ప్రబంధ పఠనాలతోపాటు సేవోత్సవాలు జరిగాయి. వైష్ణవ క్షేత్రాల్లో అధ్యయనోత్సవాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. ఆ క్రమంలో చేపట్టిన అధ్యయన పర్వంలో ప్రబంధాల పఠనం జరిగింది. ప్రత్యేక రుత్వికులు ప్రబంధాలను పఠిస్తుండగా పూజారులు అలంకారోత్సవాలను చేపట్టారు. ఉగ్రనరసింహుడిని నవనీత కృష్ణుడిగా అలంకరించి మధ్యాహ్నంవేళ సేవోత్సవాన్ని చేపట్టారు. అలంకరించిన సేవకు హారతి నివేదన జరిపి భక్తుల సందర్శనార్థమై వేదికపై అధిష్టింపచేసి సేవోత్సవాన్ని జరిపారు. రాత్రివేళ శ్రీస్వామిని కాళీయమర్ధనుడిగా అలంకరించి అధ్యయన సేవోత్సవాన్ని జరిపారు. అలంకారాల విశిష్టతను ప్రధాన పూజారులు భక్తులకు వివరించారు. కాళీయ మర్ధనుడి గర్వాన్ని అణిచేందుకు మహావిష్ణువు అవతరించిన రూపాన్ని అలంకరించి భక్తులకు కనువిందుగొలిపారు. అధ్యయన సేవోత్సవాల్లో ఆలయ ఈవో గీత, ధర్మకర్త నరసింహమూర్తి, పేష్కార్ భాస్కర్‌శర్మ, ఏఈవోలు చంద్రశేఖర్, రామ్మోహన్‌రావుతో పాటు పర్యవేక్షకులు రఘు, రమేశ్, శ్రవణ్ పాల్గొన్నారు.

నిత్యారాధనల్లో.. బాలాలయంలో వేకువజామున 3 గంటలకు సుప్రభాతం చేపట్టి ప్రతిష్ఠామూర్తులకు ఆరాధన జరిపారు. బిందెతీర్థం, బాలభోగము చేపట్టి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించి తులసీ దళాలతో అర్చన జరిపారు. సహస్రనామాల పఠనంతో అష్టోత్తరం కొనసాగింది. మహామండపంలో జరిగిన అష్టోత్తరంలో పలువురు భక్తులు పాల్గొని ఆశీస్సులు పొందారు. క్షేత్ర సందర్శనకై వచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.




అలంకార సేవోత్సవం

ముమ్మరంగా పనులు

ఏడాదిన్నరగా కొనసాగుతున్న ఆలయ విస్తరణలో గర్భగుడి చెంత శిల్పి పనులు కొనసాగుతున్నాయి. గర్భాలయంపై కప్పు నిర్మించేందుకు ముందస్తు పనులు చేపట్టారు. గర్భగుడి వాకిట ఆళ్వారుల శిల్పాల ప్రతిష్ఠ జరిగింది. ఉత్తర, తూర్పు, పడమర దిశల్లో గోపురాల నిర్మాణం పనులు పుంజుకున్నాయి. దక్షిణ దిశలో ఈనెల 20న గోపుర నిర్మాణానికి శ్రీకారం జరగనుంది. జరుగుతున్న పనులతో స్వామి ప్రాంగణం ఇలా దర్శనమిస్తోంది.

- యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే:



ఉత్తరాన గోపుర నిర్మాణం



గర్భగుడి పైకప్పు వేసేందుకు..



పడమర దిశలో గోపురం పనులు

సిద్ధగురు సేవతోనే సిద్ధావస్థ కలుగుతుంది

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పూర్ణావస్థ, సిద్ధావస్థ కలగాలంటే సిద్ధగురు సేవతోనే సాధ్యమని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి శివశక్తి శిరిడీసాయి అనుగ్రహపీఠంలో జరుగుతున్న శ్రీసాయి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం షిరిడీ సాయి భక్తుడు ఉపాసనబాబాపై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. నూతన సంవత్సరం అందరికి శుభాలు జరగాలని, సుఖ శాంతులతో జీవించాలని, దేశం సుభిక్షంగా ఉండాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భక్తులచే హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నాగిరెడ్డిపల్లిలో పూజలు నిర్వహిస్తున్న రమణానందమహర్షి

యాదాద్రిలో నేడు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బాలాలయంలో మంగళవారం వేకువజామున 4 గంటలకు సుప్రభాతం, 4:30 గంటలకు బిందెతీర్థం, ఆరాధన, 5 గంటలకు బాలభోగము, తిరుప్పావై, 5:30 గంటలకు సర్వదర్శనాలు, 7 గంటలకు నిజాభిషేకం, 8:15 గంటలకు సహస్రనామార్చన, 9:30 గంటలకు పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామికి ఆకుపూజ, 10:30 గంటలకు అధ్యయన సేవోత్సవం, మధ్యాహ్నం 12:30 గంటలకు నివేదన, అనంతరం దర్శనాలు, రాత్రి 7:20 గంటలకు ఆరాధన, 7:30 గంటలకు అర్చన, 8 గంటలకు అధ్యయనోత్సవాల్లో భాగంగా అలంకార సేవోత్సవం, 9 గంటలకు ఆరగింపు, 9:45 గంటలకు శయనోత్సవం, ద్వారబంధనం. శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు ఉ.8, 10, మ.12, సా.4 గంటలకు వ్రతాలు నిర్వహిస్తారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సలహాలేవీ..? సూచనలెక్కడ..?

(మొదటి పేజీ తరువాయి) స్థాయిలో ఆహార సలహా సంఘం అధ్యక్షుడిగా కలెక్టర్ వ్యవహరించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక వర్గాల నుంచి సభ్యులను ఎంపిక చేయనున్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో అధ్యక్షుడిగా, మండల స్థాయిలో తహసీల్దారు అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై వినియోగదారుల సమస్యలు, కల్తీలు, మోసాల గురించి చర్చించాలి. వాటి నివారణకు సంబంధిత ప్రభుత్వ శాఖలు చేపట్టాల్సిన చర్యలను సూచించాలి. తిరిగి మళ్లీ మూడు నెలలకు నిర్వహించే సమావేశంలో ప్రగతిని సమీక్షించాలి.

కాగితాలకే పరిమితం

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు వినియోగదారుల రక్షణ చట్టం- 1986తో పాటు వివిధ చట్టాలను ప్రవేశపెట్టారు. ఈ చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆహార సలహా సంఘాలకు ఉంటుంది. సంఘాలు నామమాత్రంగా మారడంతో ఇక చట్టాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆహార కల్తీ నిరోధక చట్టం(1954), నిత్యావసర వస్తువుల చట్టం(1955), డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ చట్టం(1940), నీటి కాలుష్య నివారణ చట్టం(1976), తూనికలు, కొలతల ప్రమాణాల చట్టం(1976), వ్యవసాయ ఉత్పత్తుల చట్టం (1937), ఇలా అనేక చట్టాలను అమల్లోకి తెచ్చారు. చట్టాలపై అవగాహన కల్పిస్తే వినియోగదారులు మోసపోకుండా నివారించే అవకాశం కలుగుతుంది.

యాదాద్రి, సూర్యాపేటలో వాటి జాడేది?

ఆహార సలహా సంఘాల నిర్వహణ నామమాత్రంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను విభజించి 14 నెలలు గడిచింది. కొత్తగా ఏర్పాటు చేసిన సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇంకా ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వ చౌకధర దుకాణాల్లో అక్రమాలు, వంట నూనెలు, నిత్యావసర సరకుల్లో కల్తీ పెరిగింది. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. తూకాల్లో తేడాలు కనిపిస్తున్నాయి. అక్రమాలను, మోసాలను అరికట్టాల్సిన ప్రభుత్వ శాఖలు వాటి గురించి పట్టించుకోవడం లేదు. తమకు కేటాయించిన కేసుల నమోదు లక్ష్యం పూర్తి చేసుకునేందుకు ప్రాధాన్యమిచ్చి ఆ తర్వాత చేతులు దులిపేసుకుంటున్నాయి. వినియోగదారులను చైతన్యపర్చే కార్యక్రమాలు చేపట్టడం లేదు.

సభ్యుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

అనురాధ, సూర్యాపేట జిల్లా పౌరసరఫరాల అధికారి

ఆహార సలహా సంఘం (విజిలెన్స్ కమిటీ) సభ్యుల ఎంపిక కోసం ఆదేశాలు జారీ చేశాం. ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. కమిటీ సభ్యుల ఎంపిక పూర్తయిన వెంటనే సమావేశాల నిర్వహణతో పాటు కమిటీ, సభ్యుల సూచనలు, సలహాలు స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటాం.

కమిటీని ఎంపిక చేశాం

ఉదయ్‌కుమార్, డీఎస్‌వో, నల్గొండ

ఆహార సలహా సంఘం(విజిలెన్స్ కమిటీ) ఎంపిక పూర్తయింది. కమిటీ సమావేశ నిర్వహణ కోసం కలెక్టర్ ఆమోదం కోసం దస్త్రాన్ని పంపించాం. కలెక్టర్ నిర్ణయం మేరకు తేదీని ప్రకటిస్తాం.

'మంద' గమనం

(మొదటి పేజీ తరువాయి) కొన్ని ప్రాంతాల్లో అక్టోబరు 15 వరకు వీటిని పంపిణీ చేశారు. ఆపై ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అక్టోబరు తరువాత గొర్రెలు ఈనే దశకు చేరుకుంటాయని, ఫలితంగా పక్క రాష్ట్రాల్లో ఎవరూ అమ్మడం లేదని అధికారులు చెబుతున్నారు. దీనికితోడు ఇతర రాష్ట్రాల్లో గొర్రెలు లభించకపోవడంతో పంపిణీ నత్తనడకన సాగుతోందని చెబుతున్నారు. పథకాన్ని మూడు నెలలు ఆలస్యంగా ప్రారంభించడంతో సీజన్ దాటి పోయింది. తరువాత దానిపై అవగాహన పెంచుకునేందుకు అధికారులకు సమయం పట్టింది. పంపిణీ చేసిన గొర్రెలకు మేత లభించని కారణంగా పథకాన్ని కొంత మేరకు నిలిపివేయాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలో వాతావరణం సరిపోక 3,100 గొర్రెలు అనారోగ్యంతో చనిపోయాయి.

కొనుగోలు ఇలా

గొర్రెల కొనుగోలుకు గతంలో చెప్పిన జిల్లాలకు అదనంగా మరికొన్నింటిని ప్రభుత్వం కేటాయించింది. నల్గొండకు.. ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలు, సూర్యాపేటకు చిత్తూరు, కర్నూలు., యాదాద్రి భువనగిరికి నెల్లూరు, ప్రకాశం జిల్లాలను తిరిగి కేటాయించారు. వీటి కొనుగోలుకు నిధుల ఇబ్బందిలేదని అధికారులు చెబుతున్నారు. పథకం అమలుకు కేంద్రం మంజూరు చేసిన రూ.5వేల కోట్ల నిధుల నుంచి ఇప్పటికి రూ.1800 కోట్లను ఖర్చు చేసినట్లు సమాచారం. యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలును కొనుగోలు చేస్తారు. యూనిట్ ధరలో 75 శాతం రాయితీ ఇస్తారు. 25 శాతం వ్యక్తిగతంగా లేదా బ్యాంకు రుణంగా చెల్లించాల్సి ఉంటుంది.

లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

డాక్టర్ మదన్‌కుమార్, జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి, యాదాద్రి



నిర్ణీత వ్యవధిలోనే గొర్రెల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. పథకం అమలుకు నిధుల కొరత లేదు. సాంకేతిక సమస్యలతో పాటు కొనుగోలు విధానంలో కలుగుతున్న ఇబ్బందులపై వైద్యుల నిరసన తెలుపుతుండడంతో అమలులో కొంతమేరకు జాప్యం కలుగుతోంది. ఇపుడు కొనుగోలు చేయాల్సిన జిల్లాల్లో జీవాలు ఈనే సమయం. అమ్మేందుకు కాపర్లు ఆసక్తి చూపడంలేదు. మేత కొరత లేదు. ఇందుకు అవసరమయ్యే ప్రత్యామ్నాయ చర్యలను తీసుకున్నాం.

చేసిన పనులకు చెల్లింపులేవి?

✧ నీటిపారుదల శాఖలో గుత్తేదారులకు మొండిచేయి

✧ నాలుగు నెలలుగా నిరీక్షణ



చెరువుకట్ట పనులు

భువనగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్‌కాకతీయ పనులకు చెల్లింపుల సంక్షోభం అవరోధంగా మారింది. చేసిన పనులకు నాలుగు నెలలుగా చెల్లింపులు నిలిచిపోవడంతో గుత్తేదారులు లబోదిబోమంటున్నారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినా గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ పనులు ముందుకు సాగడంలేదు. మూడు విడతల్లో పనులు చేపట్టినప్పటికీ ప్రధానంగా రెండు, మూడు విడతల్లో చేసిన పనులకు సకాలంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయి. బిల్లులు పీఏవోలో మిగులుతున్నాయి. జిల్లావ్యాప్తంగా చిన్నతరహా నీటిపారుదల శాఖకు సంబంధించి పనులకు గాను 267 బిల్లులు సుమారుగా రూ.15.30 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అప్పోసప్పో చేసి పనులు చేస్తే నెలల తరబడి జాప్యం చేస్తుండడంతో వడ్డీ భారం మీదపడి గుత్తేదారులు ఆందోళన చెందుతున్నారు.

ఖజానాలో డబ్బులు లేక..

నాలుగు నెలలుగా చెల్లింపుల సంక్షోభం నెలకొంది. ఖజానాలో డబ్బులు లేకపోవడంతో పీపీవోలో బిల్లులు విడుదల చేయడం లేదని సమాచారం. కేవలం 43 పనులకు గాను రూ.50లక్షల మేరకు బిల్లులు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చేసిన వివిధ పనులకు నాలుగు నెలల్లో సుమారు 267 బిల్లులు పీఏవోలో మూలుగుతున్నాయి. డబ్బులు ఎప్పుడు ఇస్తారా అని నాలుగు నెలలుగా గుత్తేదారులు నిరీక్షిస్తున్నారు. ప్రధానంగా 195 బిల్లులు మిషన్‌కాకతీయలో చెరువుల పునరుద్ధరణకు సంబంధించినవే. ఈ పనుల కింద సుమారు రూ.12.60 కోట్లను చెల్లించాల్సి ఉంది. మిగిలినవి కాల్వలు, ఇతర పనులకు సంబంధించినవి. మిషన్ కాకతీయ రెండో దశలో 272 పనులను రూ.52.64 కోట్లతో చేపట్టారు. వీటికి సంబంధించి 224 పనులను రూ.38.66 కోట్లతో పూర్తిచేశారు. ఈ పనులకు సంబంధించి 268 బిల్లులు చేసి పీఏవోకు పంపగా రూ.31.71 కోట్లు చెల్లించారు. ఇంకా 9 బిల్లులకు సంబంధించి రూ.658 లక్షలు చెల్లించాల్సి ఉంది. అదేవిధంగా మూడో దశ పనులలో భారీ మొత్తంలో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. 312 పనులకు రూ.54.97కోట్లతో గుత్తేదారులతో ఒప్పందం జరిగింది. డిసెంబర్ మొదటివారం నాటికి 38 పనులను పూర్తిచేశారు. నీటిపారుదల శాఖ అధికారులు 176 బిల్లులు చేసి రూ.19.40కోట్ల చెల్లింపునకు పీఏవోకు పంపారు. వీటిలో 67 బిల్లులకు రూ.8.06 కోట్లు చెల్లించారు. ఇంకా 109 బిల్లులకు సంబంధించి రూ.11.31 కోట్లు చెల్లించాల్సి ఉంది. గత ఆగస్టు నెల నుంచి ఈ చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రభుత్వం ఎప్పుడు నిధులు విడుదల చేస్తుందా.. తమ ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు జమవుతాయా అని గుత్తేదారులు ఎదురుచూస్తున్నారు. చేసిన పనులకు వెనువెంటనే పనులు నమోదుచేసి బిల్లులను పీఏవోకు పంపిస్తున్నామని నీటిపారుదల శాఖ భువనగిరి డీఈ రవీందర్ 'న్యూస్‌టుడే'కు వివరణ ఇచ్చారు. తమ వద్ద ఎలాంటి జాప్యం లేదని తెలిపారు.

గ్యాస్ సరఫరాలో చేతివాటం

☛ ఒక్కో సిలిండర్‌పై రూ.50కి పైగా వసూలు

☛ చోద్యం చూస్తున్న అధికారులు

కోదాడ, న్యూస్‌టుడే: కోదాడలో వంటగ్యాస్ ఏజెన్సీ వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తోంది. గ్యాస్ సిలిండర్ల రవాణాపై అదనపు వసూళ్లతో అందినకాడికి దండుకుంటున్నారు. డోర్ డెలివరీ పేరిట అదనంగా రూ.50కు పైగా వసూలు చేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసే జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఏజెన్సీతోపాటు సిబ్బంది ఇష్టారాజ్యంగా సిలిండర్‌పై ఎక్కువగా దోచుకుంటున్నారు. ఇంటింటికీ గ్యాస్ డెలివరీ చేసే క్రమంలో అందరికీ అసలు ధర తెలియక పోవడం వల్ల ఈ దోపిడీకు పాల్పడుతున్నారు. జులై 2016లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనంతరం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు గ్యాస్ సిలిండర్ ధరలను 16 నెలల్లో 19 సార్లు పెంచాయి. గత ఏడాది అక్టోబర్‌లో రాయితీ సిలిండర్ ధర రూ.714 ఉండగా నవంబర్‌లో రూ.808కు ఆ తర్వాత డిసెంబరు నాటికి రూ.814కు చేరింది. ఈ ధరకు అందించాల్సిన సిలిండర్‌ను రూ.830 నుంచి రూ.890 వరకు తీసుకుంటున్నారు. దూరాభారం అంటూ రవాణాకు ఇవ్వాలని బలవంతంగా వసూలు దందా చేస్తున్నారు.



వంట గ్యాస్ సిలిండర్లు

నిబంధనలు బేఖాతర్.. గత డిసెంబరులో నెలలో గ్యాస్ సిలిండర్ ధర రవాణా ఛార్జీలు, జీఎస్టీతో కలిపి రూ.814కు విక్రయించాలని అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ గ్యాస్ బుకింగ్ తర్వాత ఇచ్చే బిల్లుపై డెలివరీ ఛార్జీల కింద రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా తీసుకుంటున్నారు. గ్యాస్ ఏజెన్సీలు 5 కిలో మీటర్ల వరకు సిలిండర్ వినియోగదారునికి రవాణా ఛార్జీలు లేకుండా ఇంటికి తీసుకెళ్లి ఇవ్వాలి. ఐదు కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరం అయితే రూ.15 అదనంగా తీసుకోవాలి. ఎంత దూరం ఉన్నా ఇంతకంటే డబ్బులు ఎక్కువ వసూలు చేయవద్దనే నిబంధన గాలికి వదిలేశారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం సిలిండర్ ధరలో రూ.20 తగ్గించి తీసుకోవాలి. కానీ గ్యాస్ గోదాముకు వెళ్లిన వారికి సైతం ధరలో తేడా లేకుండా కొన్ని ఏజెన్సీ దోపిడీ చేస్తోంది.

సిలిండర్‌కు అదనంగా రూ.76 తీసుకున్నారు

కనగాల నర్సింహారావు
కోదాడ



కోదాడ పట్టణంలో గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ సిలిండర్‌కు రూ.814కు అదనంగా రూ.76 తీసుకున్నారు. గ్యాస్ ధర రూ.814 అని చరవాణికి సందేశం వచ్చింది. అదేమని డెలివరీ బాయ్‌ను ప్రశ్నిస్తే అలాగే ఇవ్వాలని తీసుకున్నాడు. గ్యాస్ కార్యాలయంలోనే రూ.750 ఇవ్వాలని.. అతనికి రూ.40 ఇవ్వాలని చెప్పి మొత్తం రూ.890 తీసుకున్నాడు. తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించినా అదనపు వసూలు మానలేదు.

అదనంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు

బిక్షూనాయక్, ఆర్డీవో, కోదాడ

గ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేసే వారు అదనంగా వసూలు చేయటం నిబంధనలకు విరుద్ధం. గ్యాస్‌తోపాటు తెచ్చే బిల్లుపై ధరను మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయాలి. అదనంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాము.

చి'వరి'కి చేరదు.. చింత తీరదు

(మొదటి పేజీ తరువాయి) నీటి సామర్థ్యం 1750 క్యూసెక్కులు. అయితే. . 1200 నుంచి 1300 క్యూసెక్యులను మాత్రమే విడుదల చేస్తున్నారు. దీని వల్ల కాలువ చివరి భూములకు నీరు అందని పరిస్థితి ఉంది.

ఆధునికీకరణకు నోచుకోని మైనర్లు



లింగగిరి మేజర్‌లో సాగునీటికి అడ్డుపడుతున్న వ్యర్థాలు

ప్రాజెక్టు ఆధునికీకరణ పనుల సమయంలో మైనర్లు, మేజర్లు అన్నింటికీ లైనింగ్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 40 శాతానికే లైనింగ్ పనులు జరిగాయి. దీని వల్ల నీటి వృధా అధికంగా జరుగుతోంది. సాగర్ నిర్మాణ క్రమంలో ఆయకట్టును స్థిరీకరించారు. తరువాత చాలా పరిధి పెరిగింది. దానిని అధికారులు గుర్తించటం లేదు. పెరిగిన ఆయకట్టును దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయాలి. ముందుగా ఆయకట్టు లెక్కలు తేల్చి ఆమేరకు నీటిని విడుదల చేస్తేనే సాగునీటి ఇబ్బందులు తొలగుతాయి.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

పానగల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని సోమవారం జిల్లా టీఎన్జీవో నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని మంత్రి ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, డీఆర్వో ఖీమ్యానాయక్, ఆర్డీవో వెంకటాచారి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, జిల్లా టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

కలెక్టర్‌ను కలిసిన బద్రాద్రి..

కొత్త సంవత్సరం సందర్భంగా జిల్లా గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ రేకల బద్రాద్రి సోమవారం జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కొత్త సంవత్సరంలో గ్రంథాలయాల అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జేసీ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

'కూరెళ్ల' స్ఫూర్తితో...

ఊరూరా గ్రంథాలయం

❒ ఇప్పటికి ఐదు విజ్ఞాన భాండాగారాల ఏర్పాటు



కక్కిరేణిలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులు (పాతచిత్రం)

మోత్కూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయం... నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఎంతటి మహోన్నతమైన పాత్ర పోషించిందో అందరికీ విదితమే. అలాంటి గ్రంథాలయం కోసం తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి వేలాది గ్రంథాలను పొందుపరిచిన ప్రముఖ కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య స్ఫూర్తి, దిశానిర్దేశంలో మరో మంచి కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారాయన. 'ఊరూరా గ్రంథాలయం' పేరిట ఇప్పటికి ఐదు గ్రామాల్లో గ్రంథాలయాలను నెలకొల్పారు. మరి కొన్ని గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఇప్పటి వరకు...

డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను స్ఫూర్తిగా తీసుకుని కోదాడ మండలం ఆమీనాబాద్‌లో స్థానికుడైన అధ్యాపకుడు లింగమూర్తి తన స్వగ్రామంలో సంఘాలంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కూరెళ్ల విఠలాచార్యులచే ప్రారంభింపజేశారు. ఇక్కడ్లలో విఠలాచార్యుల స్ఫూర్తితో పైళ్ల సుదర్శన్‌రెడ్డి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గుండ్రాంపల్లిలో అనుముల శ్రీనివాస్ ఎంతోకాలం క్రితమే గ్రంథాలయాన్ని ప్రారంభించి పాఠకుల అభిమానాన్ని చూరగొన్నారు. తంగేడిపల్లిలో, కక్కిరేణిలో కూరెళ్ల చేతులమీదుగా గ్రంథాలయాలను ప్రారంభించారు. సిరిపురం, గొల్లెపల్లి, బ్రాహ్మణవెల్లెంల గ్రామాల్లో గ్రంథాలయాలను ప్రారంభించేందుకు కూరెళ్ల తన మిత్రుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఊళ్లో గ్రంథాలయం ఉంటే...

★ ఊళ్లో గ్రంథాలయం ఉంటే అనునిత్యం దినపత్రికలు చదవొచ్చు. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు.

★ మహనీయులు రాసిన గ్రంథాలను చదివి చైతన్యం పొందే అవకాశం కలుగుతుంది.

★ విద్యార్థులు, నిరుద్యోగులకు అవసరమయ్యే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను చదువుకునే అవకాశం కలుగుతుంది.

★ వృద్ధులకు, విశ్రాంత ఉద్యోగులకు కాలక్షేపం కోసం ఆధ్యాత్మిక గ్రంథాలు, నవలలు, మహనీయుల జీవిత చరిత్రలు ఇతర పుస్తకాలు చదువుకునే అవకాశం దొరుకుతుంది.

★ పుస్తక పఠనం ద్వారా ప్రజలు, యువతీయువకులు, విద్యార్థులు చైతన్యం కలిగి, సన్మార్గంలో నడుస్తూ, సమసమాజ నిర్మాణంలో భాగస్వాములవుతారు.

ఊరూరా గ్రంథాలయం ఉండాలి...

డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులు, వెల్లంకి

ఊరిలో గ్రంథాలయం ఉండటం వల్ల ప్రజలు ఎంతో చైతన్యవంతమవుతారు. అందుకే నా మిత్రులు, సన్నిహితులు ఉన్న చోటల్లా గ్రంథాలయాలు స్థాపించేందుకు కృషిచేస్తున్నాను. గ్రంథాలయాలు లేని గ్రామాలు ఈ దిశగా ఆలోచించాలి. వాటి ఏర్పాటుకు ముందుకు రావాలి. మంచి పనికోసం ఎందరో సహకారాన్ని అందిస్తారు. దాతల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు సులువవుతుంది.



కక్కిరేణిలో గ్రంథాలయం ఏర్పాటు సందర్భంగా పుస్తకాన్ని అందజేస్తున్న దృశ్యం

గురుకులంలో చదువు... ఉన్నత స్థాయి కొలువు



నిరుపేదలైన ప్రతిభ గల విద్యార్థులకు ఉన్నతమైన విద్యనందించాలనే ఆలోచనతో ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నెలకొల్పింది. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ గల వారికి అందులో ప్రవేశం కల్పించింది. వారికి మంచి విద్యనందించటంతో చక్కగా చదువుకున్న విద్యార్థులు మంచి స్థానంలో స్థిరపడ్డారు. తుంగతుర్తిలోని తెలంగాణ బాలుర గురుకులంలో చదివిన విద్యార్థులు కొందరు చదువులో రాణించి మంచి ఉద్యోగంలో స్థిరపడి గురుకుల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. కొన్ని మాసాల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సై ఉద్యోగ ఫలితాల్లో గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వీరిలో ఒకరు శిక్షణలో ఉండగా మిగతా ఇద్దరు కొద్ది రోజుల్లో శిక్షణకు వెళ్లనున్నారు. వీరేకాకుండా ఇంకా అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, వైద్యులుగా, ఉపాధ్యాయులు, ఆదాయపన్ను శాఖ అధికారులుగా, బ్యాంకు, ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులుగా ఉద్యోగాలు సాధించి గురుకులానికి, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొస్తున్నారు. వీరిలో కొందరు...


– తుంగతుర్తి,న్యూస్‌టుడే:

ఇన్‌కమ్‌టాక్స్ అధికారిగా:



తుంగతుర్తిలోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా పని చేసిన కాశ రఘురాములు కుమారుడు అరవింద్ ఇదే పాఠశాలలో పది వరకు చదివారు. పదిలో 558 మార్కులు సాధించి ఇంటర్ హైదరాబాదులోని నారాయణ కళాశాలలో చదివి 966 మార్కులు సాధించారు. ఇంజినీరింగ్ (సివిల్) తమిళనాడులోని తిరుచ్చిలో పూర్తి చేశారు. ఆ తర్వాత స్టాఫ్ సెలక్షన్ కమిటీ పరీక్షకు 6 నెలలు చదివారు. ఆ తర్వాత పోటీ పరీక్షలో 38 ర్యాంకు సాధించి ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. ఆరు మాసాల నుంచి తిరుపతిలోని ఇన్‌కమ్‌ట్యాక్స్ కార్యాలయంలో పని చేస్తున్నారు.

నాన్న పడిన కష్టాన్ని చూసి ఎస్సైగా:



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవునిబండకు చెందిన ఏమిరెడ్డి రాంరెడ్డి నిరుపేద. ఊళ్లో బతుకుదెరువు లేక పోవటం, పిల్లల చదువుల కోసం నార్కట్‌పల్లికి వలస వచ్చారు. ఆయనకు ఇద్దరు కుమారులు. హమాలీ, కూలి పని చేసి వీరిని చదివించారు. వీరిలో చిన్న కుమారుడైన శ్రీకాంత్‌రెడ్డి ఆరు నుంచి పది వరకు తుంగతుర్తిలోని గురుకులంలో చదివారు. పదిలో 558 మార్కులు సాధించగా నల్గొండలోని ప్రగతి జూనియర్ కళాశాల యాజమాన్యం ఈయనకు ఉచిత విద్యను అందించగా చదివారు. ఆ తర్వాత ఇంజినీరింగ్ హైదరాబాదులోని గురునానక్ కళాశాలలో పూర్తి చేశారు. చదువు పూర్తైన తర్వాత జరిగిన పోలీసు, ఎస్సై పరీక్షలకు పోటీ పడి చదివారు. మొదట పోలీసు ఉద్యోగం సంపాదించారు. అనంతరం ప్రకటించిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికయ్యారు. సివిల్ ఎస్సైగా నెల రోజుల నుంచి శిక్షణలో ఉన్నారు. 'మా నాన్న మాకోసం పడిన కష్టమే నన్ను ఉన్నత స్థాయికి ఎదగాలనే పట్టుదలను పెంచింది' అన్నారు. తన విజయం వెనుక తండ్రి పడ్డ కష్టం, మామ గోపాల్ రెడ్డి ప్రోత్సాహాన్ని ఎన్నడూ మరిచిపోలేను అంటున్నారు.

అసిస్టెంట్ ఇంజినీర్‌గా:



తుంగతుర్తి నియోజకవర్గంలోని గుమ్మడవెల్లికి చెందిన మల్లమ లింగయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండటంతో గ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన అనంతరం పై చదువును తుంగతుర్తిలోని తెలంగాణ గురుకులంలో చదివారు. సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేశారు. ఇటీవల నిర్వహించిన ఇంజినీరింగ్ ఉద్యోగ భర్తీలో ఆర్అండ్‌బీ శాఖలో (జాతీయ రహదారి) అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగం సంపాదించారు. ప్రస్తుతానికి కల్వకుర్తి డివిజన్‌లో ఉద్యోగం చేస్తున్నారు.

బ్యాంకు అధికారిగా సురేష్:



మండల కేంద్రానికి చెందిన బత్తుల సరస్వతి, అంజయ్యల కుమారుడు సురేష్ 6 నుంచి 10 వరకు గురుకులంలో చదివారు. ఇంటర్ ఖమ్మంలోని ఎక్సలెన్స్ కళాశాలలో పూర్తి చేసి బీటెక్ (మైనింగ్) జేఎన్‌టీయు మంథని(ఖమ్మం)లో పూర్తి చేశారు. మొదటగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో క్లర్క్ ఉద్యోగం సంపాదించారు. కొద్ది నెలల అనంతరం జరిగిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నిర్వహించిన పోటీ పరీక్షలో విజయం సాధించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బ్యాంకు అధికారి(పీవో)గా ఉద్యోగం సంపాదించారు. ప్రస్తుతానికి షోలాపూర్‌లోని బ్రాంచిలో డిప్యూటీ మేనేజరుగా ఉద్యోగం చేస్తున్నారు.

నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి:



మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన పొన్నాల పాండు, మంగమ్మలకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడైన శరత్ తల్లికడుపులో ఉన్న సమయంలోనే తండ్రి మరణించారు. కుమారులిద్దరిని తల్లి కష్టపడి పోషించింది. శరత్ ప్రాథమిక విద్య వరకు తుంగతుర్తిలోని శ్రీ శారదా విద్యామందిర్‌లో చదివి ఆ తర్వాత పది తెలంగాణ గురుకులంలో చదివారు. పదిలో 520 మార్కులు సాధించారు. ఇంటర్ సూర్యాపేటలోని సాయిగౌతమి కళాశాలలో పూర్తి చేశారు. ఇంజినీరింగ్ విద్యను హైదరాబాదులోని ప్రిన్స్‌స్టన్ కళాశాలలో పూర్తి చేశారు. నిరుపేద కుటుంబం కావటంతో పై చదువులు చదువుకునే ఆర్థిక స్థోమత లేక పోవటంతో ఉద్యోగార్జన కోసం కష్టపడ్డారు. మొదట పోలీసు ఉద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఎస్సై పరీక్షకు పోటీ పడి చదివి ఉద్యోగానికి ఎంపికయ్యారు. త్వరలో పోలీసు సంస్థ నిర్వహించే శిక్షణకు వెళ్లనున్నారు.

మొదటి ప్రయత్నంలోనే విజయం



వేములపల్లి మండలం శెట్టిగూడేనికి చెందిన ఈసం దిలీప్ కుమార్ వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. తండ్రి లక్ష్మయ్య వ్యవసాయం చేస్తుండగా తల్లి విమల అంగన్‌వాడీ టీచర్. గ్రామంలో ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత పాఠశాల విద్యను తుంగతుర్తిలోని బాలుర గురుకులంలో చదివారు. ఇంటర్ నారాయణ కళాశాలలో ఇంజినీరింగ్ విద్యను ఖాదర్ మెమోరియల్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం జరిగిన పోలీసు కానిస్టేబుల్ నియామక పరీక్షకు తయారయ్యారు. మొదటి ప్రయత్నంలోనే పోలీసు ఉద్యోగం సంపాదించాడు. తర్వాత ఎస్సై పరీక్షకు సంసిద్ధుడై మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగానికి ఎంపికైనాడు. త్వరలో నిర్వహించే శిక్షణకు వెళ్లనున్నాడు.



అర్వపల్లిలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

చిత్ర కళ.. చిన్నారులు భళా

శిక్షణ పొందుతున్న 50 మంది విద్యార్థులు



జాజిరెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీలు పట్టి చదువుపైనే కాకుండా చిత్ర లేఖనంలో కూడా చిన్నారులు రాణిస్తున్నారు. పలు ఆకర్షణీయమైన బొమ్మలు వేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. చదువుతో పాటు చిత్రలేఖనంపై ప్రత్యేక శిక్షణ ఇస్తుండటంతో విద్యారులు ఆసక్తి కనబరుస్తూ వివిధ పోటీలలో నిలుస్తున్నారు. గ్రంథాలయ వారోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, మండల స్థాయిలో నిర్వహించే చిత్రలేఖనం పోటీలలో పాల్గొని అనేక బహుమతులు గెలుచుకున్నారు అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు.

విద్యార్థులకు నిత్యం ఒక పీరియడ్‌లో చిత్ర లేఖనం పై శిక్షణ ఇస్తున్నారు. దీంతో చిన్నారులు ఆకట్టుకునే బొమ్మలు నేర్చుకుంటున్నారు. దేవుళ్లు, రోడ్డు భద్రత ట్రాఫిక్, చారిత్రాత్మకమైన కట్టడాలు, వివిధ వాహనాలు, ప్రముఖుల చిత్రాలు, వివిధ రకాల బొమ్మలు వేస్తున్నారు.

చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడమంటే ఇష్టం...



జ్యోత్స్న– 5వ తరగతి

చిన్నపటి నుంచి బొమ్మలు గీయడమంటే చాలా ఇష్టం. నేను చూసిన ఏదైనా అంశంపైన వెంటనే చిత్రాలను గీస్తుంటాను. ఒక చిత్రం గీసేటప్పుడు నా మనసులో ఊహించుకుంటాను. ఆ తరువాత గీస్తే బొమ్మ అద్భుతంగా వస్తుంది. ఇటీవల గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలో బహుమతి గెలుచుకున్నాను.

దేవుళ్ల బొమ్మలు వేస్తా...



ఎడ్ల జ్యోతిక– 5వ తరగతి

దేవుళ్ల బొమ్మలు వేయడమంటే చాలా ఆసక్తి. శ్రీ కృష్ణుడు, ఆంజనేయ స్వామి, వెంకటేశ్వర స్వామి, శివుడు, శివలింగం తదితర దేవుళ్ల చిత్రాలు గీస్తాను. దేవుళ్ల చిత్రాలు గీయడంవల్ల దైవ భక్తి చింతన పెరగుతోంది. దేవుళ్ల చరిత్రలు కూడా తెలుసుకుంటున్నాను.

మా సార్ చక్కగా నేర్పిస్తున్నారు...



రావుల హేమంత్– 6 వ తరగతి

మా పాఠశాలలో మా సారు నిత్యం చిత్రలేఖనం ఎలా వేయాలో నేర్పిస్తున్నారు. చిత్రాలు గీసేటప్పుడు మనస్సు ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెరుగుతోంది. మా పాఠశాలలో సుమారు 50మంది వరకు చిత్రాలు గీయడం నేర్చుకుంటున్నారు. ఎప్పుడూ చదువే కాదు విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తి వెలికి తీసే ప్రయత్నం ఉపాధ్యాయులు చేయడం సంతోషంగా ఉంది.

చూస్తే గీస్తా...



శ్రీ తేజ, 6 వ తరగతి


ఏదైనా బొమ్మను చూస్తే గీస్తాను. బొమ్మ మనస్సులో మెదిలిదంటే ఉన్నది ఉన్నట్లుగానే కాకుండా ఎలా గీస్తే జీవం పోసినట్లు ఉంటుందో ఆలోచించి అలాంటి ఆకృతిలో గీస్తాను. సూర్యాపేటలో నిర్వహించిన ఒక పోటీలో అధికారులచే ప్రశంసలు అందుకున్నాను.

చిత్రలేఖనంతో ఏకాగ్రత పెంపు...



ఖమ్మంపాటి జగన్– ప్రిన్సిపల్

చిత్రలేఖనంతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది. ఆసక్తి ఉన్న విద్యార్థులకు చిత్రలేఖనంలో మెలకువలు నేర్పిస్తున్నాం. సుమారు 50 మంది విద్యార్థులు చిత్ర లేఖనం నేర్చుకుంటున్నారు. చదువే కాకుండా ఇతర కళలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం.



చిన్నారులు గీసిన వివిధ రకాల చిత్రాలు

ఎన్నెన్నో ఆటలు... మరెన్నో పతకాలు

★ ప్రత్యేక శిక్షణలో తాళ్లసింగారం పాఠశాల విద్యార్థులు

★ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు



తాళ్లసింగారం ఉన్నత పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి సూచనలతో ఆటల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

తాళ్లసింగారం (నూతనకల్), న్యూస్‌టుడే:

ఎనిమిదేళ్లుగా ఆ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. వారికి నిత్యం శిక్షణ అందిస్తూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతస్థాయికి తీసుకెల్తున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించడంతో రాష్ట్రాలు దాటి వెళ్లి తమ ప్రతిభను చాటుకుంటున్నారు నూతనకల్ మండలం తాళ్లసింగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు.

2010లో రంగారావు వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరడంతో ప్రస్తానం మొదలైంది. ఏడాదిపాటు విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించిన ఆయన బదిలీపై వెళ్లడంతో ఆటలకు ఆటంకం ఏర్పడింది. ఏడాదిపాటు విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడులేక మైదానం వైపు ఎవరూ చూడలేదు. 2012లో బదిలీపై పాఠశాలకు చేరుకున్న వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడలను వెలికి తీసి మైదానం బాట పట్టించారు. 2012 నుంచి నేటి వరకు కబడ్డీ, ఖోఖో, పరుగుపందెం, జావెలిన్ త్రో, డిస్కస్‌త్రో, షార్ట్‌పుట్ విభాగాల్లో 20 మంది విద్యార్థులను నేషనల్ స్థాయికి వెళ్లేలా ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల క్రీడలను ఆస్వాదిస్తూ వారిని ముందుకువెళ్లడానికి తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఇంటివద్ద వ్యతిరేకత రాకుండా కూడా వ్యాయామ ఉపాధాయుడు జాగ్రత్తలు తీసుకుంటారు. క్రీడల్లో నైపుణ్యం కలిగి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు రప్పించి వారికి క్రీడల్లో రాణిస్తే కలిగే ప్రయోజనాలు ఎప్పటికప్పుడు అవగాహన పరుస్తున్నారు. పాఠశాల స్థాయిలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో ఆడిన విద్యార్థులు నేడు ఇంటర్, డిగ్రీ చదువుతూ నేటికీ ఆటల్లో ప్రతిభకనబరుస్తూ ఎన్నెన్నో పతకాలను పొందుతూ తాళ్లసింగారం పాఠశాల ఖ్యాతిని నలుమూలల చాటిచెబుతున్నారు.





డిస్కస్‌త్రోలో శిక్షణ పొందుతున్న జటంగి శ్రీకాంత్



జావెలిన్‌త్రోలో అజ్మీర కవిత

శిక్షణపొంది క్రీడల్లో ప్రతిభకనబరుస్తున్న విద్యార్థులు

పాతులోతు మౌనిక (కబడ్డి), గుగులోతు అరుణ (కబడ్డీ), బొడ్డు రజిని (కబడ్డీ), జటంగి లింగస్వామి (కబడ్డీ), జటంగి శ్రీకాంత్ (డిస్కస్‌త్రో), పొడిశెట్టి మహేశ్వరి (డిస్కస్‌త్రో), జటంగి మధూకర్ (డిస్కస్‌త్రో), పాతులోతు స్వప్న(షార్ట్‌పుట్), అజ్మీర కవిత (జావెలిన్‌త్రో), చీడ సైదులు (జావెలిన్ త్రో), గునగంటి శ్రావణి (జావెలిన్‌త్రో), బొడ్డు మహేష్ (ట్రిబుల్ జంప్), జటంగి భవాని (వాలీబాల్), జటంగి భూమిక (వాలీబాల్), ప్రియాంక (వాలీబాల్), మమత(వాలీబాల్).



డజన్‌కు మించి ప్రశంసాపత్రాలు, వివిధ పతకాలు సాధించిన పాతులోతు మౌనిక, గుగులోతు అరుణ



జాతీయ స్థాయి పతకాలు సాధించిన ఇంటర్ విద్యార్థులు పొడిశెట్టి మహేశ్వరి, గునగంటి శ్రావణి, చీడ సైదులు

కృత్రిమ మేధ... శ్రమ ఆదా...

● మిర్యాల యువకుడికి అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనే అవకాశం

● కృత్రిమ మేధస్సుపై పరిశోధన పత్రం సమర్పణ ● డెన్మార్క్, సింగపూర్‌లలో ప్రసంగం

'డ్రైవర్లు లేకుండానే నడిచే స్వయం చోదక కార్లు, వాహనాలు తయారీ, కంప్యూటర్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయటం, మనుషులు చేయాల్సిన పనులు మరింత సులభతరం చేసేందుకు ఉద్దేశించిన 'కృత్రిమ మేధస్సు' రంగంలో మిర్యాలగూడ యువకుడు మేకల ధీరజ్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన రెండు సదస్సుల్లో తన పరిశోధన పత్రాలు సమర్పించారు... తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కడే రెండు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనగా .... హాజరైన అందరిలో పిన్న వయస్కుడిగా ఘనత పొందారు.'

మిర్యాలగూడ,న్యూస్‌టుడే:

పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన వైద్య దంపతులు డాక్టర్ మేకల భవాని, శంకర్‌రావుల కుమారుడు మేకల ధీరజ్. ప్రస్తుతం దిల్లీలోని అమెరికా కంపెనీ స్ప్రింక్లర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. 2017 మార్చిలో ఐఐటీ కాన్పూరు నుంచి బీటెక్ పూర్తిచేశారు. బీటెక్ చదువుతూనే కృత్రిమ మేధస్సుకు సంబంధించిన పలు అంశాలలో ప్రధానంగా 'మిషన్ లెర్నింగ్' విభాగంలో పరిశోధన పత్రాలు రూపొందించారు. చదువుతూనే పరిశోధన పత్రాలు రూపొందించటం కష్టతరం కాగా ఈ లక్ష్యాన్ని సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. చదువుతున్న సమయంలో తాను రూపొందించిన పత్రాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే సదస్సుల ఎంపికకు పంపారు. వీటిని పరిశీలించిన జడ్జిల బృందం మేకల ధీరజ్ పరిశోధన పత్రాలను ఎంపిక చేసి రెండు సదస్సులకు అవకాశం కల్పించారు.

★ 2017 సెప్టెంబరు 7 నుంచి 11 వరకు డెన్మార్క్‌లోని కోపన్‌హగన్ పట్టణంలో నిర్వహించిన 'ఈఎంఎన్ఎల్‌పీ' (ఎంపరికల్ మెథడ్స్ ఆన్ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్) సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం లభించింది. ఈ సదస్సుల్లో ప్రపంచ దేశాల నుంచి కృత్రిమ మేధస్సు అంశంపై పలువురు పాల్గొని తమ పరిశోధనలు సమర్పించగా మేకల ధీరజ్ తన పరిశోధన వ్యాసం సమర్పించి ప్రసంగించారు. ఈ సదస్సులో పాల్గొన్న అతిపిన్న వయస్కుడు మేకల ధీరజ్ కావటం విశేషం.



★ 2017 నవంబరు 6 నుంచి 10 వరకు సింగపూర్‌లో 'సీఐకేఎం-2017' (మేధస్సు, సమాచార నిర్వాహణపై అంతర్జాతీయ సదస్సు)లో మేకల ధీరజ్‌కు పాల్గొనే అవకాశం లభించింది. ఈ సదస్సులో తన పరిశోధన పత్రం సమర్పించి కృత్రిమ మేధస్సు అంశంపై ప్రసంగించారు.



ఐఐటీ కాన్పూర్‌లో తల్లిదండ్రులు మేకల భవానీ, శంకర్‌రావుతో ధీరజ్



సింగపూర్ సదస్సులో ప్రసంగిస్తున్న మేకల ధీరజ్ (దాచిన చిత్రం)

నవయుగానికి నాంది పలికే ఆవిష్కరణలు

మేకల ధీరజ్

మారుతున్న ఆధునిక పరిస్థితుల్లో నవయుగానికి నాంది పలికే ఆవిష్కరణలు చేసేందుకు కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్ దోహద పడుతున్నాయి. ఐఐటీ కాన్పూరులో చదివే సమయంలో దీనిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. పూర్తి ఏకాగ్రతతో సాధన చేయటంతో నా పరిశోధన పత్రాలు అంతర్జాతీయ సదస్సులో ఎంపికయ్యాయి. ఐదుగురు జడ్జిలు పూర్తి పరిశీలన తరువాత ఎంపిక చేశారు. రెండు సదస్సుల అనుభవంతో భవిష్యత్తులో మరింత ముందుకు సాగుతాను.

సమస్యలపై పోరాటం చేస్తా: సంకినేని

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై భాజపా పోరాటం చేస్తుందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కృష్ణాకాలనీలోని తన నివాసంలో భాజపా కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కలెక్టరేట్‌ను మార్చే వరకు ప్రజా ఉద్యమం చేస్తామన్నారు. దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నేటికీ నెరవేర్చలేదన్నారు. ఎస్ఆర్ఎస్పీ రెండో దశకు కంతానపల్లి రిజర్వాయర్‌ను అనుసంధానం చేస్తేనే రెండు పంటలకు నీరు వస్తుందన్నారు. స్కిల్ ఇండియాలో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి బిక్షం, పట్టణ అధ్యక్షుడు ఎండీ అబిద్, సంకినేని వరుణ్‌రావు, మమతారెడ్డి, వీరేంద్ర, కిరణ్, సైలేంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో కాలమానిని ఆవిష్కరిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు తదితరులు

టైఅండ్‌డై పట్టుచీరల ఉత్పత్తిదారుల సంఘం పనితీరు ఆదర్శనీయం

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: చేనేత టైఅండ్‌డై పట్టుచీరల ఉత్పత్తిదారుల సంఘం చేసిన అభివృద్ధి పనితీరు ఆదర్శనీయమని రాష్ట్ర చేనేత సేవ కేంద్రం అదనపు డైరెక్టర్ హిమజకుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం 40వ వార్షికోత్సవ మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో సిల్క్‌మార్క్‌పై అవగాహన సదస్సులు, నకిలీ చీరలపై ఆందోళన, చేనేత వస్త్రాలు ధరించాలని చేనేత వాక్, పలు సేవ కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుంచి ఏదో ఆశించే సంఘాలు ఉన్న నేటి తరుణంలో సొంతగా సంఘం సొంత భవన నిర్మాణానికి స్థలాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. సంఘానికి క్లస్టర్ మంజూరుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. సంఘం మరింత అభివృద్ధి చెంది చేనేతకు మరింత జీవం పోయాలని కోరారు. అనంతరం సంఘం సభ్యులకు శాశ్వత గుర్తింపు కార్డులను అందజేశారు. సంఘం అధ్యక్షుడు తడ్క రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కర్నాటి ధనంజయ్య, తడ్క వెంకటేశం, భారత లవకుమార్, భారత వాసుదేవ్, గర్దాసు బాలయ్య, రాంగోపాల్‌రావు, కడవేరు చంద్రయ్య, చిట్టిపోలు శ్రీనివాస్, బడుగు దానయ్య, బడుగు చండీకేశ్వర్, భోగ విష్ణు, కుందారపు జంగయ్య, సంగెం చంద్రయ్య, సుంకి భాస్కర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సంఘం శాశ్వత గుర్తింపు కార్డును అందజేస్తున్న ముఖ్య అతిథులు

నూతన కార్యవర్గం

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గాన్ని సోమవారం నల్గొండలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లపు భిక్షపతిరావు, గౌరవాధ్యక్షుడిగా అలుగుబెల్లి రాఘవరెడ్డి, సహాధ్యక్షుడిగా కంది మట్టపల్లి, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శిగా ఓంకారచారి, కార్యదర్శులుగా ఉప్పలయ్య, మల్లయ్య, బుచ్చిరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రూపని వెంకన్న ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం నల్గొండ రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల మల్లిఖార్జున్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం: 542.20 అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల: 7,029 క్యూసెక్కులు
కుడి కాల్వద్వారా నీటి విడుదల: 9,450 క్యూసెక్కులు
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల: 89 క్యూసెక్కులు
సాగర్ జలాశయానికి నీటిరాక : 5,077 క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం : 869.80 అడుగులు
శ్రీశైలం జలాశయానికి నీటిరాక : నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల : 2,200 క్యూసెక్కులు
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల: 22,122 క్యూసెక్కులు

ప్రభుత్వ కార్యాలయాలకు ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లు

● ఆలేరు ఏడీఈ శ్రీనివాసులు

ముఖాముఖి

ఆలేరు, న్యూస్‌టుడే:

ఆలేరు సబ్‌డివిజన్ పరిధిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలి. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను డిస్కం సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. సంస్థ పరంగా సకాలంలో పరిష్కారం కాకుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలి. సాధ్యమైనంత వరకు త్వరితగతిన పరిష్కరిస్తాం. జనవరి నెల చివరి నాటికి సబ్‌డివిజన్ పరిధిలోని ఆలేరు, యాదగిరిగుట్ట, రాజపేట మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తామని ఆలేరు సబ్‌డివిజన్ డిస్కం ఏడీఈ జి.శ్రీనివాసులు తెలిపారు. 'న్యూస్‌టుడే' ఆయనతో 'ముఖాముఖి' నిర్వహించింది.


జి.శ్రీనివాసులు

న్యూస్‌టుడే: సబ్‌డివిజన్ పరిధిలో ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లు అమర్చే పనుల ప్రగతి ఏస్థాయిలో ఉంది?

ఏడీఈ: ఆలేరు డిస్కం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నెల రోజుల్లో నాటికి ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తాం. అనంతర కాలంలో సంస్థ పరంగా ఆదేశాలు వచ్చిన తర్వాత మిగతా కేటగిరీలకు సంబంధించి కూడా ప్రీపెయిడ్ మీటర్లను అమర్చుతాం.

న్యూ: ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల పనితీరు ఎలా ఉంటుంది?

ఏడీఈ: ఇందుకు సంబంధించి ముందుగానే రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. నగదు నిల్వ అయిపోయిన వెంటనే విద్యుత్ సరఫరాను నిలిచిపోతుంది. అయితే సెలవు దినాలు, కార్యాలయ పనివేళల అనంతరం నగదు నిల్వ అయిపోయిన పక్షంలో సరఫరా నిలిచిపోదు. మరుసటి రోజు పనివేళలు ప్రారంభమైన అనంతరం మాత్రమే సరఫరా నిలిచిపోతుంది.

న్యూ: కొత్తగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తుకు అవకాశం ఉందా?

ఏడీఈ: అవకాశం ఉంది. రూ.4,950లను డీడీ రూపంలో ఏదేని జాతీయ బ్యాంకులో చెల్లించాలి. ఒక్కో కనెక్షన్‌కు సంబంధించి అవసరమైన విద్యుత్ స్తంభాలు, తీగల ఏర్పాటును కూడా సంస్థ పరంగా చేపడుతాం.

న్యూ: విద్యుత్ నియంత్రిక మరమ్మతుల సమయంలో డిస్కం, ఎస్పీఎం సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మీరేమంటారు?

ఏడీఈ: మరమ్మతుల సమయంలో ఎవరైనా డబ్బులు అడిగితే మాదృష్టికి తీసుకురావాలి. ఎవ్వరికీ నయాపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.

న్యూ: సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ బిల్లుల వసూళ్లు ఎలా ఉన్నాయి?

ఏడీఈ: ఆలేరు డిస్కం సబ్‌డివిజన్ పరిధిలో నెల వారీగా బిల్లులు సుమారు రూ.2కోట్లు ఉంటుంది. ప్రతీ నెల 95శాతం వరకు వసూళ్లు చేస్తున్నాం. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బిల్లులు మాత్రమే బకాయిలుగా ఉన్నాయి. నూరుశాతం బిల్లులు వసూలుచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

న్యూ: విద్యుత్ ఉపకేంద్రాలలో అవసరమైన కంట్రోల్ రూమ్(ఆపరేటర్ గది), విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం లాంటి లేవు కదా?

ఏడీఈ: అవసరమున్న విద్యుత్ ఉపకేంద్రాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాం. ఒకటి, రెండు చోట్ల నీటివసతి లేదు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. శారాజీపేట సబ్‌స్టేషన్‌కు మంజూరైన కంట్రోల్‌రూమ్ నిర్మాణ పనులు త్వరలో చేపడుతాం.

న్యూ: దీన్‌దయాళ్ గ్రామ జ్యోతి పథకం ప్రగతి ఎలా ఉంది?

ఏడీఈ: సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 1,022 దరఖాస్తులు అందాయి. రాజపేట మండలంలో ఇప్పటికే 500 స్తంభాలను నాటించాం. త్వరలో దరఖాస్తుదారులందరికీ కనెక్షన్లు ఇస్తాం.

న్యూ: దీన్‌దయాళ్ గ్రామజ్యోతి యోజనలో రాయితీ వివరాలు ఏమిటి?

ఏడీఈ: ఇందులో దారిద్ర్యరేఖ దిగువనున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారికి నెలకి 50 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. అంతకు మించి వినియోగమైతే బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. బీసీ, ఓసీలకు ఎలాంటి రాయితీ ఉండదు.

న్యూ: కొత్తగా సబ్‌స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

ఏడీఈ: పూర్వ ఆలేరు మండలం మాటూరు లేదా ఇక్కుర్తి, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలలో కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదనలు అందజేస్తాం.

న్యూ: ఆలేరు డిస్కం సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?


ఏడీఈ: సబ్‌డివిజన్ పరిధిలో 17వేలకు పైగా వ్యవసాయ, 31వేలకు పైగా ఇతర కనెక్షన్లు ఉన్నాయి.

న్యూ: అక్రమ విద్యుత్ కనెక్షన్లు డిస్కం సిబ్బంది కనుసన్నల్లో కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి కదా..?

ఏడీఈ: అక్రమ విద్యుత్ కనెక్షన్లకు పూర్తిగా తొలగించాం. ఎవరైనా అక్రమంగా విద్యుత్‌ను వాడుకుంటే మొదటి సారి జరిమానా, రెండో సారైతే క్రిమినల్ కేసు నమోదు చేస్తాం. ఇందుకు సంస్థ పరంగా విజిలెన్స్ బృందాలు కూడా పనిచేస్తున్నాయి. అక్రమంగా విద్యుత్ వాడుకోవడం నేరం.

సాగర్ ఆయకట్టులో ముమ్మరంగా వరినాట్లు

నడిగూడెం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో ఆయకట్టులో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బావులు, బోర్లు ఆధారం ఉన్న రైతులు ఇప్పటికే వరినాట్లు పూర్తి చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మేజర్, మైనర్ కాల్వల పరిధిలో, ఎత్తిపోతల పథకాల ఆయకట్టులో రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఖరీఫ్ కంటే అధిక విస్తీర్ణంలో రైతులు వరిసాగు చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో సాగర్ జలాశయానికి సకాలంలో నీరు చేరలేదు. దీంతో ఆయకట్టులో వరిసాగు పూర్తి స్థాయిలో చేపట్టలేదు. కేవలం బావులు, బోర్లు ఆధారంగా ఉన్న రైతులు మాత్రమే వరిసాగు చేపట్టారు. ప్రస్తుతం రబీ సీజన్‌కు సాగు నీరు అందుబాటులో ఉండటంతో రైతులు వరిసాగుకు సిద్ధమయ్యారు. సాగర్ నీటి విడుదల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రైతులు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేశారు. సాగర్ కాల్వలకు 10 విడతలుగా సాగునీరు విడుదల చేస్తున్నారు. దీంతో ఆయకట్టు పరిధిలోని రైతులందరూ వరిసాగుకు మొగ్గు చూపుతున్నారు.


నడిగూడెంలో సాగుతున్న వరినాట్లు

వరిసాగుకే మొగ్గు..సాగర్ ఎడమ కాల్వకు వంతుల వారీగా నీటి విడుదలను ప్రకటించినప్పటికీ అధిక శాతం రైతులు వరి సాగుపైనే మొగ్గు చూపుతున్నారు. నీటి లభ్యత ఆధారంగా రైతులు పూర్తి స్థాయిలో భూములను దున్ని వరినాట్లకు సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేవారు. ఖరీఫ్‌లో ఆలస్యంగా నీరు విడుదల కావడంతో నీటి ఆధారం లేని రైతులు వాణిజ్య పంటలు సాగుచేశారు. రబీలో మాత్రం వరిసాగు చేపట్టారు. పక్షం రోజుల్లో ఆయకట్టు పరిధిలో వరినాట్లు పూర్తి కానున్నాయి. అందరూ ఒకేసారి నాటుకు సిద్ధపడటంతో గ్రామాల్లో కూలీల కొరత నెలకొంది. గతంలో ఎకరాకు రూ.1200 నుంచి రూ.1500 వరకు నాటు వేసినందుకు కూలీ ఇచ్చేవారు. ప్రస్తుతం రైతుల అవసరాల దృష్ట్యా కూలీ రేట్లు ఎకరాకు రూ.1800 నుంచి రూ.2వేల వరకు చెల్లిస్తున్నారు. దీంతో గ్రామాల్లో కూలీల కొరత అధికంగా ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి రైతులు సొంతంగా రవాణా వాహనాలను సమకూర్చుకుని కూలీలను తరలిస్తున్నారు.

టీఆర్టీలో హిందీ భాషా పండితులకు అవకాశం కల్పించాలి

భువనగిరి ఆబాది, న్యూస్‌టుడే: టీఆర్టీలో హిందీ భాషాపండితులకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గండమల్ల విశ్వరూపం, రాష్ట్ర కోశాధికారి ఐతగాని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణంలో జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అత్యవసర సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పండితులకు ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చాలని, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితుల పోస్టులకు పదోన్నతులు కల్పించాలని, భాష అభివృద్ధి కోసం ప్రతీ ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో 11,12 ప్రకారం విద్వాన్, మధ్యమ విశారద పూర్తి చేసిన వారికి జీవో నెం.25ను రద్దు చేసి టీఆర్టీలో అవకాశం కల్పించాలన్నారు. అనంతరం సంఘం కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిసెల బాలస్వామి, గౌరవ సలహాదారు కొంగరి రవీందర్, సహాధ్యక్షురాలు మర్రి గంగమ్మ, కార్యదర్శి ఎర్రబెల్లి నాగమల్లు, తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర స్వామి, యాదగిరిగుట్ట మండల ప్రధానకార్యదర్శి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్రీయ ఉపాధ్యాయ పరిషత్ నాయకులు

మూసీ వృథా నీటికి... చెక్ డ్యామ్

6,030 ఎకరాలు సాగులోకి

కేతేపల్లి, న్యూస్‌టుడే: మూసీ ప్రాజెక్టు నిండిన సమయంలో డ్యామ్ గేట్లు ఎత్తగానే ఆ నీరంతా జిల్లాలోని దామరచర్ల మండలం వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తోంది. ఆ వృథా నీటిని నిల్వ చేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగం భావించింది... మూసీ ప్రాజెక్టు దిగువ ఏటిలో పన్నెండు చోట్ల చెక్‌డ్యామ్‌లు నిర్మించి ఆయా ప్రాంతాల్లోని బీడు భూములకు సాగునీరు, పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలను పైకి తెచ్చేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తుంది... ఈచెక్ డ్యామ్‌ల నిర్మాణం పూర్తయితే మూసీ ఏటి వెంట ఉన్న ఉమ్మడి జిల్లాలో ఎనిమిది మండలాల్లోని పల్లెల్లో సాగు, తాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయి. మూసీ ప్రాజెక్టు నీరు వృథా కాకుండా అవసరమైన చోట్ల చెక్‌డ్యామ్‌లు నిర్మించి వాటివెంట ఉన్న బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని ఇటీవల సూర్యాపేటకు వచ్చిన కేసీఆర్ బహిరంగసభలో ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా సర్వేచేసి నీటిపారుదల శాఖాధికారులు అవసరమైన నివేదికను ప్రభుత్వానికి అందించారు. మూసీ ప్రాజెక్టు దిగువన 12 చోట్ల చెక్‌డ్యామ్‌లు నిర్మించి వాటికి ఆనుకొని ఉన్న 6030 ఎకరాల భూమిని ప్రత్యక్షంగా సాగులోకి తేవాలని అధికారులు యోచిస్తున్నారు. వర్షాకాలంలో మూసీ పరివాహక గ్రామాల్లోని చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో వాగులు, వంకల ద్వారా వచ్చే నీరు ఈచెక్‌డ్యామ్‌ల వద్ద నిలకడగా నిలిచిపోతుంది.


ఉప్పలపహాడ్ శివారులో చెక్‌డ్యామ్ నిర్మించాల్సిన ప్రదేశం

నిత్యం చేపల వేట

మూసీ చెక్‌డ్యామ్‌లో సుమారు మూడు కిలోమీటర్ల పొడవునా నీరు నిలువ ఉండటంతో ఇందులో చేపలు పెరుగుతున్నాయి. కాసనగోడు, ఎండ్లపల్లి గ్రామాలకు చెందిన సుమారు 350 మంది మత్స్యకారులు ప్రతిరోజూ చేపలు పట్టుకుంటారు. సాయంత్రం వేళల్లో వలలు వేసి ఉదయాన్నే వచ్చి వలలు లాక్కొని చేపలను సేకరిస్తున్నారు. మరికొందరు కార్మికులు పగలు, రాత్రి చేపలవేట చేస్తారు. ఇందులో పట్టిన చేపలను నకిరేకల్, సూర్యాపేట మార్కెట్‌లతో పాటు పరిసర గ్రామాలకు వెళ్లి విక్రయించుకొని వస్తారు.

మూడు కిలోమీటర్ల పొడవునా నీరు

మూసీ ఏటిలో అటు నుంచి ఇటు సుమారు ఆరు అడుగుల ఎత్తులో పటిష్టమైన చెక్‌డ్యామ్ కట్టడంతో మూడు కిలోమీటర్ల పొడవునా నీరు నిలువ ఉంటుంది. మూసీ ప్రాజెక్టు దిగువకు వచ్చే నీటితో పాటు పరిసర గ్రామాల్లోని వాగులు, వంకల ద్వారా ఏటిలో కలిసే నీటితో చెక్‌డ్యామ్ నిండుతుంది. దీంతో కాసనగోడు, కొత్తపేట శివారు, ఎండ్లపల్లి, టేకుమట్ల గ్రామాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి.

ఏటా వృథా అవుతున్న జలాలు

మూసీ జలాశయం నీటి నిలువ సామర్థ్యం 4.4 టీఎంసీలు. వర్షాధారంపైనే ఆధారపడిన ఈ ప్రాజెక్టు నిండగానే దిగువ మూసీలోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది జలాశయం నీటిని 19 రోజుల పాటు విడుదల చేశారు. సుమారు 5 టీఎంసీల నీరు వృథాగా దిగువకు వెళ్లింది. గత సంవత్సరం ఆరు టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది.

కాసనగోడు కింద ఐదు వందల ఎకరాల్లో సాగు:

చెక్‌డ్యామ్ నీటితో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదు వందల ఎకరాల భూములు సాగవుతున్నాయి. కాసనగోడు, ఎండ్లపల్లి, టేకుమట్ల, తండా గ్రామాల రైతులు విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసుకొని వరిపొలాలు సాగు చేస్తున్నారు. చెక్‌డ్యామ్‌కు దూరంగా ఉన్న రైతులు పైపులైన్‌లు వేసుకొని సాగునీటిని తమ భూముల్లో తరలించుకుంటున్నారు. మరికొంతమంది రైతులు తమ భూముల్లో బోర్లు వేసుకొని పొలాలు సాగు చేస్తున్నారు. సమీపంలో చెక్‌ డ్యామ్ నిండా నీరు నిలువ ఉండటంతో ఎక్కడ బోర్లువేసినా 60 నుంచి 100 అడుగులలోపులోనే నీరుపడుతుంది. ఒక్కసారి మూసీ నిండితే వర్షంతో పనిలేకుండా రెండు, మూడు సీజన్‌లకు సాగునీరు అందుతుంది.

ఎత్తిపోతల పథకం నిర్మించాలి:

బుర్రి యాదవరెడ్డి, మూసీ డీసీ కమిటీ అధ్యక్షుడు



మూసీ డ్యామ్‌లో సమృద్ధిగా నీరున్న రోజుల్లో వృథాగా పోయే నీరు కొంతమేర చెక్‌డ్యామ్‌లలో నిలువ ఉంటుంది. కాసనగోడు చెక్‌డ్యామ్‌కు ఎత్తిపోతల పథకం నిర్మించి ఎగువ ప్రాంతాల్లోని భూములకు సాగునీరు అందించాలని రైతులు ప్రతిపాదిస్తున్నారు. ప్రస్తుతం కత్వపై మోటార్లు పెట్టి రైతులు పొలాలను సాగుచేస్తున్నారు.

పర్రె కాలువల ద్వారానే సాగు:

ఎన్.రమేష్, మూసీ ఇంజనీర్



మూసీ జలాశయం నుంచి వృథాగా పోతున్న నీటిని కొంతమేర నిలువ ఉంచేందుకు చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తే ఇప్పటికే ఉన్న పర్రె కాల్వల ద్వారానే భూములు సాగు చేసుకోవచ్చు. ఉప్పలపహాడ్ శివారులో చెక్‌ డ్యామ్ నిర్మించడంతో ఉప్పలపహాడ్, కొప్పోలు, భీమారం గ్రామాలకు చెందిన సుమారు 600 ఎకరాల భూములు నిరంతరం మూసీ నీటితో పారుతాయి. డైవర్షన్ పథకాలతో అదనపు భూములకు కూడా సాగు నీరు అందించవచ్చు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని పీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ శివారులో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయి పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఎస్టీలు, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. హుజూర్‌నగర్, కోదాడలో అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని తెలిపారు. హుజూర్‌నగర్‌కు 100 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోదాడలో ఆసుపత్రి స్థాయి పెంపు, వ్యవసాయ అవసరాల తీర్చేందుకు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయించామని గుర్తు చేశారు. తెరాస హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదనిన్నారు. హుజూర్‌నగర్ ఆదర్శ కాలనీలో 4 వేల ఇళ్ల నిర్మాణం ప్రారంభించినా ఇప్పటి వరకు వాటిని పూర్తి చేయలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. మద్దతు ధర కోరిన రైతులను, హక్కుల కోసం పోరాటం చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అవమానపర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని విమర్శించారు. దశల వారీగా రుణమాఫీ చేయటం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలదేన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తామని తెలిపారు. రెండు నియోజకవర్గాల ప్రజలే తమకు పిల్లల్లాంటి వారని ఉత్తమ్, పద్మావతి దంపతులు చెప్పారు.

అధిక సంఖ్యలో తరలివచ్చిన శ్రేణులు... హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చారు. సభ ప్రాంగణంలో రెండు నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సభలకు సంబంధించిన ఫోటోలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న ఏపూరి సోమన్న ధూంధాం ... ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న కళాబృందం ఆటపాటలతో ఆకట్టుకుంది.





సభలో ఏపూరి సోమన్న కళాబృందం ప్రదర్శన * ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు


సుధాబ్యాంకు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి జగదీశ్‌రెడ్డి

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: సుధాబ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని.. బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు తోడ్పడాలని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని సుధాబ్యాంకు నూతన వసుధ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కో-ఆప‌రేటివ్ బ్యాంకులు ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా సేవలు అందించటం అభినందనీయమన్నారు. బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించి వారి విశ్వాసం పొందాలన్నారు. అంతకు ముందు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి సుధాబ్యాంకు 'వసుధ' (వసుధ ఆండ్రాయిడ్ యాప్) పథకాన్ని ప్రారంభించారు. తమ చరవాణి ద్వారా రూ.100లు నూతన యాప్ ద్వారా బ్యాంకు ఖాతాలోకి జమచేశారు. సుధాబ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, సుధాబ్యాంకు ఛైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఎస్.వి.ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు, తెదేపా రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, తెరాస నాయకులు బడుగుల లింగయ్య యాదవ్, పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు కట్కూరి గన్నారెడ్డి. బాంక్ డైరెక్టర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ధ్యానంతో ప్రశాంతత

సూర్యాపేట (తాళ్లగడ్డ), న్యూస్‌టుడే: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం జమ్మిగడ్డలోని అరవింద కేంద్రంలో వివిధ పార్టీల నాయకులతో కలసి కొద్ది సేపు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధ్యానంతో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన కేకును మంత్రి కోసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, వేదాసు వెంకయ్య, దోసపాటి గోపాల్, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పటేల్ రమేష్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా ఉన్నారు.


ధ్యానం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

పేదల అభివృద్ధికి పెద్దపీట

తుమ్మలపెన్‌పహాడ్(ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: పేదల అభివృద్ధికి తెరాస ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం కృష్ణసముద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు రెండు పడక గదులను మంజూరు చేస్తుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందకుండా పోయాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం నిరంతరం కృషిచేస్తున్నారని ఆయన తెలిపారు. త్వరగా లే అవుట్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్, ఆర్అండ్‌బీ డీఈ మహిపాల్‌రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ కసగాని లక్ష్మి, వైస్ ఎంపీపీ కంచర్ల వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: సూర్యాపేట పట్టణంలోని జీవీవీ ఫంక్షన్ హాల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మారం లింగరెడ్డి, గాలి రమేష్ నాయుడు, పగడాల ఉపేందర్‌రెడ్డి, గోపగాని కృష్ణ, శేషగాని నరేష్, సంతోష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ట్రస్మా నాయకులు

ప్రతిభ

What was the previous name of WTO?

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

ప్రతిభ

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాల్లో కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటిచే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝాన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణకంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి

నాయని సుబ్బారావు - వత్సల

అడవి బాపిరాజు - శశికళ

శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి

విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్వియోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనే'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నెలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృథు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్.రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధీ నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడవి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ


15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1-3	4-3	7-2	10-3	13-1
2-1	5-1	8-1	11-2	14-4
3-4	6-1	9-4	12-3	15-3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!




ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులు న్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.




- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

కాలిన విద్యుత్తు నియంత్రిక... 20 గ్రామాలకు కష్టాలు

దామరచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని వాడపల్లిలో గల 132కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో గల పవర్ ట్రాన్స్‌ఫార్మరు కాలిపోవడంతో 15 రోజులుగా 20 గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో కోత విధిస్తున్నారు. జనవరి1 నుంచి వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించగా... ఇక్కడ మాత్రం విద్యుత్తు సరఫరాలో నిత్యం గంటల కొద్దీ అంతరాయం కల్గుతోంది. వివరాల్లోకి వెళితే...వాడపల్లి వద్ద గతేడాది 132 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ 31.5 ఎంవీఏ, 15 ఎంవీఏ సామర్థ్యం కల్గిన రెండు విద్యుత్తు నియంత్రికలు ఉన్నాయి. వీటి ద్వారా దామరచర్ల, అడవిదేవులపల్లి, జానపహాడ్‌తో పాటు పరిశ్రమలలో ఉన్న 33/11 కేవీ ఉపకేంద్రాలకు విద్యుత్తు సరఫరా చేస్తారు. ఈ నాలుగు ఫీడర్ల ద్వారా సుమారు 20 గ్రామపంచాయతీలకు విద్యుత్తును అందించాల్సి ఉంది.

☛ గతేడాది 132కేవీ ఉపకేంద్రం ప్రారంభ సమయంలోనే 31.5 ఎంవీఏ పాత పవర్‌ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. అప్పటి నుంచి దఫదఫాలుగా మరమ్మతులు చేస్తున్నారు. 15 రోజుల క్రితం ఈ నియంత్రిక కాలిపోయింది. దీంతో మిగిలిన ఒక్క నియంత్రికతోనే నెట్టుకొస్తున్నారు. ఫీడర్లకు దఫాల వారీగా విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. వ్యవసాయానికి ఇచ్చే 9 గంటలలో రెండు గంటలు కోత విధించారు. గృహాలకు నిత్యం 6 గంటల పాటు విద్యుత్తు నిలిపేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

☛ కాలిపోయిన నియంత్రిక స్థానంలో మరొకటి ఏర్పాటు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు. మరో నియంత్రికను నిజామాబాద్ నుంచి రప్పిస్తున్నామని... అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తుండటంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వాడపల్లిలో 132కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో కాలిపోయి నిరుపయోగంగా ఉన్న నియంత్రిక

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీ వుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, **ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్)** - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, **ఉ.9.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **ఉ.11.00: గోరుముద్దలు** - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, **ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, **ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్"** - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, **మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - అవలక్కి ఎర్రియప్ప, **మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్** - అరవి కబాబ్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - గుమ్మడికాయ హల్వా, **మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్** - గుమ్మడికాయ గింజలతో సూప్, **మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్)** - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** ఇండియన్ కేక్, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, **మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ** - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, **మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్"** - ఉల్లి పునుగులు, **మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్** - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, **మ.3.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ **లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం**, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ **గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

maa **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ



రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగిఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపు పచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

చెరకులో చెదపురుగులు

ముచ్చెలు నాటినప్పటి నుంచి చెరకులో అయిదారు కణుపులు ఏర్పడే వరకు చెదపురుగుల తాకిడి ఉంటుంది. సారవంతమైన నల్లరేగడి భూముల్లో ఈ చెదపురుగులు తక్కువగా ఉన్నప్పటికీ, తేలికపాటి ఇసుక, గరప నేలల్లో ఎక్కువగా ఉంటాయి. నీటి వనరులు తక్కువగ ఉండే భూముల్లో ఇవి ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి భూమిలోని ముచ్చెలను కూడా తొలుస్తాయి. కనుక మొలకభాగం (కన్నులు) కూడా చెదపురుగులకు ఆహారమైపోతుంది. దాంతో సాళ్ళలో ఖాళీలు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని గమనించడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికీ చెదపురుగులే దీనికి కారణమని గ్రహించలేం. విత్తన లోపమని భ్రమపడతాం లేదా విత్తనం నేలలో ఎక్కువ లోతుకు పోయి ఉంటుందని భావిస్తాం. ముచ్చెలు నాటిన వారం రోజుల్లోపు మొలకలు కనిపించక పోతే, అక్కడ మట్టిని పెకిలించి చూడాలి. ముచ్చెలు డొల్లలుగా ఏర్పడి చెదపురుగులు కనిపిస్తాయి. అలా ఖాళీలు ఏర్పడిన చోట మళ్ళీ ముచ్చెలు నాటినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి చెరకు సాగుకు ముందుగానే చెదపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.

నివారణ చర్యలు: 5 శాతం ఆల్డ్రిన్, 5 శాతం క్లోరిన్‌గానీ, 5 శాతం హెప్టాక్లోర్ గానీ, ఎకరాకు 10 కిలోలు చొప్పున విత్తడానికి ముందే సాళ్ళలో చల్లడం ద్వారా చెదలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. సహజంగా 6-8 కణుపులు ఏర్పడినపుడు చెదపురుగులు పెరుగుతున్న గడలను ఆశించి నష్టపరుస్తాయి. ఆ దశలో వెంట వెంటనే నీరు పారించడం వల్ల చెదపురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఆ దశలో చెరకునకు నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఎక్కువ నీరందించినా నష్టం ఉండదు.

– ఎ.నవీన్‌రెడ్డి, ఈనాడు వ్యవసాయ విభాగం

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబురాలు

భక్తులతో ఆలయాల కిటకిట



గుండాల: పిల్లలతో కలిసి రంగవల్లులు వేస్తున్న మహిళ

భువనగిరి: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గు వేస్తున్న మహిళలు

యాదగిరిగుట్ట: ముగ్గు వేస్తున్న యువతి



సూర్యాపేటలో పోలీసులు ఏర్పాటుచేసిన కేకును కోస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



నల్గొండ: సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ కళాశాలలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి తదితరులు



నల్గొండ: గడియారం చౌరస్తాలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న యువకులు

ఆంగ్ల నూతన సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ జిల్లా వ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. ఆనందోత్సాహాల మధ్య గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో వేడుకలను జరుపుకున్నారు. చర్చిల్లో ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మికత శోభను సంతరించుకుంది. జిల్లాలోని ప్రముఖ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే బారులుతీరి నిల్చున్నారు. ఇళ్ల ముంగిట రంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

– సూర్యాపేట, న్యూస్‌టుడే



నల్గొండలో కేకు కోస్తున్న జిల్లా జడ్జి తిరుమలరావు



నల్గొండ: కాన్వెంట్ చర్చి ఆవరణలో మొక్కలు నాటుతున్న విదేశీయులు



బీబీనగర్: నూతన సంవత్సర వేడుకల కేకును కోస్తున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి



సూర్యాపేటలో సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు



మట్టపల్లిలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల రద్దీ



సూర్యాపేట: ఉండ్రుగొండలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు బారులుతీరిన భక్తులు

ప్రజాదరణ పొందాలి: కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికారులు తమ విధి నిర్వహణలో ప్రజాదరణ పొందేలా పనిచేయాలని కలెక్టర్ కె.సురేంద్రమోహన్ అధికారులకు సూచించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా సోమవారం సూర్యాపేటలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పలువురు జిల్లా అధికారులతో కలిసి కేక్ కోసి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన గత సంవత్సరంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయటంలో అధికారులు కీలక పాత్ర పోషించారని, ఈ సంవత్సరం సైతం ప్రజలకు మరింత చేరువై ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి కేక్ తినిపించారు. జేసీ డి.సంజీవ రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రకాష్‌జాదవ్, డీఆర్డీవో ఎస్.కిరణ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి తండు మురళీమోహన్‌గౌడ్ తదితరులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేక్ కోస్తున్న కలెక్టర్ కె.సురేంద్రమోహన్

మంత్రికి శుభాకంక్షలు తెలిపిన అధికారులు... సూర్యాపేట (తాళ్లగడ్డ), న్యూస్‌టుడే: విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సురేంద్రమోహన్‌తోపాటు పలువురు రెవెన్యూ అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జేసీ సంజీవ రెడ్డి, డీఆర్‌వో యాది రెడ్డి, ఆర్డీవో మోహన్‌రావు, సూర్యాపేట తహసీల్దార్ మహమూద్ అలీతోపాటు జిల్లాలోని పలు మండలాల తహసీల్దార్లు ఉన్నారు.



కలెక్టర్ కె.సురేంద్రమోహన్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

కోదాడ

రాయితీపై జింక్ పంపిణీకి సిద్ధం

కోదాడ రూరల్, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై జింకును పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారిణి పి.జ్ఞానేశ్వరీదేవి సోమవారం తెలిపారు. మండలానికి 10టన్నుల జింక్ అందుబాటులో ఉందని, రెండోతేదీ నుంచి అందించనున్నట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలతోపాటు ఆధార్‌కార్డు, దరఖాస్తుఫారంతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

దుస్తుల పంపిణీ

కోదాడ, న్యూస్‌టుడే: కోదాడలోని గుడిబండ రోడ్డులో గల బేతేల్ గాస్పెల్‌లో వితంతువులకు, వృద్ధులకు, పేద మహిళలకు దుస్తులు దానం చేశారు. డాక్టర్ బీవీఎస్‌ప్రసాద్, డాక్టర్ కె.జనార్దన్‌కుమార్‌లు వారికి దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ కె.శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: రైతులకు ఉచిత విద్యుత్తు పంపిణీని హర్షిస్తూ కోదాడలో సోమవారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి తెరాస రాష్ట్ర కార్యదర్శి ఏర్నేని వెంకటరత్నంబాబు, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నంబాబు మాట్లాడుతూ రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ ఏర్పడితే కరెంటు తీగలపై దుస్తులు ఆరేసుకోవడమేనని గతంలో కొందరు నాయకులు ఎద్దేవ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వారికి బుద్ధి చెప్పే విధంగా రైతులకు కరెంటు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంబడికర్ర శ్రీనివాస్, రాయపూడి వెంకటనారాయణ, కొక్కు లక్ష్మినారాయణ, ఎస్.కె.మధార్, సుగుణాకర్, లైటింగ్ ప్రసాద్, భాస్కర్, ముంద్రా శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే అవార్డులకు ఎంపిక

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా ప్రజా సంక్షేమ సంఘం ఖమ్మం స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రస్థాయిలో అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటించారు. కోదాడకు చెందిన వాసవీ కపుల్స్ క్లబ్ కోదాడ అధ్యక్షురాలు ఓరుగంటి రమ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మానసిక విశ్లేషకులు చారు గుండ్ల రాజశేఖర్, సూక్ష్మకళాకారుడు తమలపాకుల సైదులు ఎంపికయినట్లు తెలిపారు. వీరికి ఈనెల 3న హన్మకొండలోని అంబేడ్కర్‌భవన్ ఆడిటోరియంలో బహుమతి ప్రదానం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

శాంతినగర్(అనంతగిరి గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన సురభి స్టాలిన్ తమ్మర వద్ద రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టిన ఘటన సోమవారం జరిగింది. ఈ ఘటనలో స్టాలిన్ అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడలో క్షౌరశాలలో పని ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన అతడిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేస్తున్న దాతలు

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఖానాపురానికి చెందిన కుందం విజయభూపాలరెడ్డి, కరుణ దంపతులు రూ. లక్ష విరాళం ఈవో ప్రసాద్‌కు అందజేశారు. దాతలను స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు.

–న్యూస్‌టుడే, తిరుమలగిరి(జగ్గయ్యపేటగ్రామీణం)

పల్లెకు రాని బస్సులు

☛ ప్రమాదపు అంచున ఆటోల్లో ప్రయాణాలు ☛ నీటి మూటలైన ఆర్టీసీ ప్రచారాలు



పట్టణాలకే పరిమితమైన పల్లె వెలుగు బస్సు సర్వీసులు



బస్సులు సకాలంలో రాక ఆటోలో ఇలా ప్రయాణం...

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే:

ప్రతి గ్రామానికి పల్లెవెలుగు బస్సులు నడుపుతామని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని ప్రచారాలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 200లకు పైగా గ్రామాలున్నాయి. కోదాడ ఆర్టీసీ డిపో నుంచి అన్ని గ్రామాలకు బస్సులు నడవటం లేదని ప్రయాణికుల నుంచి విన్నపాలు వస్తున్నాయి. బస్సులు సకాలంలో రాకపోవటంతో ఆయా గ్రామాల ప్రయాణికులు ఆటోలలో ప్రయాణిస్తున్నారు. ఒకవేళ గ్రామాలకు బస్సులు నడిచినా ఉదయం, సాయంత్రం ఒక ట్రిప్పు మాత్రమే నడుపుతున్నారు. ఈ మధ్య కాలంలో అత్యవసర ప్రయాణం చేయాల్సి వస్తే ఆటో కోసం ఎదురు చూడాల్సిందే. ప్రతి గ్రామం నుంచి కనీసం 10కి పైగా ఆటోలు పట్టణానికి నడుస్తున్నాయి. ఆటో కదలాలంటే కనీసం 10 మంది ప్రయాణికులు ఎక్కాల్సిందే. అంత వరకు అత్యవసరం ఉన్నా ప్రయాణికులు ఎదురుచూడాల్సిందే.



ఆటో వెనుక తన లగేజీతో కూర్చుని వెళుతున్న ప్రయాణికుడు

పాఠశాల, కళాశాలల విద్యార్థులకే పరిమితం

ప్రస్తుతం ఒక రూట్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సులు పాఠశాల, కళాశాలల విద్యార్థులకు మాత్రమే పరిమితమయ్యాయి. ఉదయం ట్రిప్పు విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు హాజరయ్యేందుకు, తిరిగి సాయంత్రం ఇళ్లకు చేరేందుకు మాత్రమే ఆర్టీసీ పల్లెవెలుగులు నడుస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆటోల కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. ఇదే అదనుగా భావించిన ఆటో యాజమానులు ఛార్జీలు, సరకుల రవాణాకు ఇష్టారాజ్యంగా డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.

ప్రమాదపు అంచున ప్రయాణం

ఆర్టీసీ బస్సులు పల్లెలకు లేవని తెలిసిన ఆటో యాజమానులు పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఏడు, ఎనిమిది మందికి పరిమితమైన ఆటోల్లో 15 మందికి పైగా ఎక్కించుకొని వెళ్తున్నారు. ఈ పరిస్థితుల్లో జరగరాని సంఘటనలు జరిగితే పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే దుస్థితి నెలకొంది.

సరకుల రవాణాకు ఇబ్బందులు పడుతున్నాం

కూటికంటి నాగయ్య, వ్యాపారస్థుడు

గ్రామాల్లో బడ్డి కొట్లలో సరకులు అమ్ముకుంటున్నాం. సరకులు, కూరగాయల కొనుగోలుకు నిత్యం పట్టణానికి వస్తుంటాం. సరకులు తీసుకెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవటంతో ఆటోలలో వెళ్లాల్సి వస్తుంది. ఆటో వాళ్లు లగేజీకి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదే ఆర్టీసీ బస్సులో అయితే తక్కువ ఖర్చుతో మా గమ్యస్థానాలకు చేరుకుంటాం.

కళాశాల విద్యార్థులతోనే బస్సు నిండిపోతుంది:

సురేష్, రత్నవరం



ఆర్టీసీ అధికారులు బస్సు పాస్ సౌకర్యంతో కళాశాల విద్యార్థుల కోసం గ్రామాలకు బస్సులు నడుపుతున్నారు. ఉదయం, సాయంత్రం ఒక ట్రిప్పులలో విద్యార్థులతోనే బస్సు నిండిపోతుంది. మా లాంటి ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే ఇబ్బందులకు గురవుతున్నాం. ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులు నడిపించాలి.

బస్సులు సకాలంలో రాకనే ఆటోలను ఆశ్రయిస్తున్నాం

రణబోతు సంతోష్‌రెడ్డి, కోడిపుంజులగూడెం



మా గ్రామానికి గతంలో రోజూ ఐదారు ట్రిప్పులు ఆర్టీసీ బస్సులు నడిచేవి. ప్రయాణం సురక్షితం, సౌకర్యంగా ఉండేది. ఇటీవల కాలంలో ఆర్టీసీ అధికారులు ఆదాయం రావడం లేదని బస్సును రెండు ట్రిప్పులకే పరిమితం చేశారు. మధ్యలో అవసరాల నిమిత్తం పట్టణానికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సి ఉంటుంది. తిరిగి అధికారులు బస్సులను పునరుద్ధరిస్తే ఆర్టీసీని ఆదరిస్తాం.

ప్రయాణికులు ఆదరిస్తే బస్సులు నడుపుతాం

శ్రీనివాసరావు, డిపో మేనేజర్



ఒక రూట్‌లో వెళ్లే బస్సుకు ఆయా గ్రామస్థులు ఏకమై మా బస్సులను ఆదరిస్తే ఆ రూట్‌లో ఎన్ని ట్రిప్పులైనా నడిపించేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉంది. ప్రయాణికుల నిరాదరణ వల్లే ఆయా రూట్లలో బస్సులను తగ్గించాం. నష్టాలు రాని పరిస్థితుల్లో తప్పకుండా ప్రయాణికుల సౌకర్యం కోసం బస్సులు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయించకుండా సురక్షితమైన ప్రయాణాన్ని ఆర్టీసీ అన్ని వేళల అందిస్తుంది.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి అన్నారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో కేజీ విద్యను ప్రారంభించి ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులను నియామకం చేయాలన్నారు. సర్వీసు రూల్స్ రూపొందించి, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం దైనందిని, కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఎ.మంగ, జిల్లా కార్యదర్శులు పద్మావతి, పి.గోపీరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.వెంకటేశ్వరరెడ్డి, జేవీవీ జిల్లా అధ్యక్షుడు చందా శ్రీనివాసరావు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సనత్‌కుమార్, ఉపేందర్, నాగేశ్వరరావు, ఎన్.హర్షవర్ధన్‌రాజు, శ్రీనివాస్, నంద, సుబ్బారావు, ఆంజనేయులు, బ్రహ్మయ్య, అనిల్‌కుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



దైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు

సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కొల్లు రామతులసి సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. సామాజికసేవ, హరితహారం, అక్షరాస్యతలో విశేష కృషి చేసినందుకు గాను ఈ అవార్డును అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో బుధవారం అవార్డును అందజేస్తారని పేర్కొన్నారు.



రామతులసి

పాల క్యాన్ల పంపిణీ



కూచిపూడిలో పాలక్యాన్లను అందిస్తున్న హెరిటేజ్ మేనేజర్ డి.వరప్రసాద్

కూచిపూడి(కోదాడ రూరల్), న్యూస్‌టుడే: మండలంలోని కూచిపూడిలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాడిరైతులకు పాలక్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ కోదాడ ప్రాంత మేనేజర్ డి.హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు పాడిపై దృష్టి సారించాలన్నారు. పాడితో లాభాలను ఆర్జించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పాడిరైతులు పాల్గొన్నారు.

సినిమాలు

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: **శ్రీనివాస** - హలో, **రంగా** - ఒక్కక్షణం, **సాయికృష్ణా** - 2 కంట్రీస్, **శకుంతల** - ప్రాజెక్ట్-2, **వెంకటేశ్వర** - ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

కూరగాయల ధరలు:

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: బెండకాయలు 30, టమాట 10, వంకాయలు 20, కాకర కాయలు 36, దొండ కాయలు 30, ఆలుగడ్డలు 16, దోసకాయ 20, గోరుచిక్కుడు 34, క్యారెట్ 60, క్యాబేజీ 30.

కుర్చీల బహూకరణ

మంచ్యాతండా(మఠంపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మంచ్యాతండాలోని బాప్టిస్ట్, కల్వేరిక మిషన్ చర్చిలకు అదే గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ రూ. 4వేలు విలువైన 10 కుర్చీలను సోమవారం సంబంధిత చర్చిల పాస్టర్లు ఎస్. మంగ్యా, ఎస్. హట్యాకు అందజేశారు. కార్యక్రమంలో కిషన్, రాయసెల్, కోట్య, రెడ్యానాయక్, గోపా, సక్రియ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ

నూతన సంవత్సర వేడుకలు



తెదేపా కార్యాలయంలో కేక్ కోస్తున్న నాయకులు

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సర్పంచి, వార్డు కౌన్సిలర్ పార సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక మార్కెట్ కమిటీ అతిథి గృహంలో కేక్ కోశారు. నూతన సంవత్సరంలో తెరాస పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వీరారెడ్డి, ఎస్. కె. షఫి, తెరాస పట్టణ అధ్యక్షుడు కుక్కడపు బాబు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌యాదవ్, రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బెలిదె అశోక్, పాలూరి, కొండయ్య, మార్కెట్ కమిటీ డైరక్టర్ పి. వెంకటేశ్వర్లు, ఎస్. కె. గౌస్, వి. వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

నడిగూడెం: నడిగూడెం మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నడిగూడెం సాయి మందిరంలో కేక్ కోసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నడిగూడెం సామాజిక భవనంలో, సర్వేజన సుఖీనోభవంతు ఆధ్వర్యంలో, తెరాస యువజన విభాగం ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో

కోదాడ: కోదాడ తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేక్ కోశారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పాడిపంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి ప్రభాకర్, కౌన్సిలర్ దండా వీరభద్రం, నంభూరి సూర్యం, చీమశ్రీను, కేవీరత్నం, కట్టా సతీష్, సంపెట ఉపేందర్, బడేసాహెబ్, మైసారమేష్, సాలయ్య, దుర్గారావు, మైకు నాగులు, బుచ్చిబాబు పాల్గొన్నారు.

మిఠాయిల పంపిణీ

కోదాడ పట్టణం: కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, రామినేని ట్రాన్స్‌పోర్టు అధినేత రామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం కోదాడ డివిజన్ స్థాయి పోలీసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేశారు. డివిజన్ స్థాయిలో ప్రశాంత వాతావరణంలో 31వ రాత్రి పోలీసులు విధులు నిర్వర్తించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, సీఐలు రజితారెడ్డి, రవిలతో పాటు డివిజన్‌లోని ఎస్సైలు, ఎస్సైలు పాల్గొన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సంస్థ వారు డీఎస్పీ రమణారెడ్డిని కార్యాలయంలో కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. కాలమానిని, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ అందరూ ధ్యానంపై దృష్టి పెట్టాలని సూచించారు.



నడిగూడెం: సాయి మందిరంలో నూతన ఏడాది వేడుకలు



కోదాడ: కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో కేకు కోస్తున్న జడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్

ఆలయాల్లో ..

కోదాడ పట్టణం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతోపాటు సిరి సంపదలతో సుఖంగా ఉండాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు పర్వతం సైదాచారి అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో స్థానిక శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూములూరి లక్ష్మీనారాయణ, చెన్నోజు వెంకన్న, సత్యనారాయణ, శంకరాచారి, రమేష్, శ్రీనివాసాచారి, రేవూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

కోదాడ: కోదాడలో బొడ్రాయి (నాభిశిల) పునః ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కోదాడలో బొడ్రాయి పక్కన రామ మందిరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పాశం లక్ష్మి కేక్ కోశారు.

చర్చిలలో ..

కోదాడ పట్టణం: పట్టణంలోని పలు చర్చిలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాప్టిస్టు చర్చిలో పాస్టర్ యేషయా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు, పాటలు పాడారు. క్రీస్తు బోధనలను వినిపించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.



కోదాడ: కేక్ కోస్తున్న కౌన్సిలర్ పాశం లక్ష్మి

కోదాడ పట్టణం: కేఎస్ఎన్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు నిర్వహించారు. ప్రత్యేక ముగ్గులు వేసి చిన్నారులు అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగాల, న్యూస్‌టుడే: మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. తెరాస, కాంగ్రెసు పార్టీ కార్యాలయాల్లో ఆపార్టీ నాయకులు కేకు కోసి పంపిణీ చేశారు. మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కేకు కోసి పంపిణీ చేశారు. చిలుకూరు సీపీఐ దొడ్డా నర్సయ్య భవనంలో సీపీఐ నాయకులు నారాయణరావు, వెంకటేశ్వర్లు, శివాజీనాయక్, శ్రీనివాస్‌యాదవ్, జెర్రిపోతులగూడెంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు గన్నా ఆశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లు స్వామి, పుల్లారావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మోతె రూరల్, న్యూస్‌టుడే: మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం జరిపారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. యువకులు ద్విచక్ర వాహనాలపై అర్ధరాత్రి వరకు తిరుగుతూ కేరింతలతో సందడి చేశారు. అనంతరం కేకు కోసి పంపిణీ చేశారు.



చిలుకూరు: గ్రంథాలయంలో కేకు కోస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు నారాయణరావు తదితరులు

సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం ఈనెల 7న స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. 2017 వార్షిక బడ్జెట్ వివరాలను సభ్యులకు తెలియజేశారు. అనంతరం సభ్యులకు దైనందిని, కాలమానిలను అందించారు. అంతకు ముందు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జాన్‌షరీఫ్, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్, హనుమారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఐకాస కన్వీనర్ రంగాచారి కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐకాస నియోజకవర్గ కన్వీనర్ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. మేకల నాగేశ్వరరావు, కేఎల్ఎన్ రావు, కంబాల శ్రీనివాస్, దొడ్డా నరసింహారావు, హనుమంతరావు, కాకి అజయ్, పీవీ దుర్గాప్రసాద్, భిక్షం, చందర్‌రావు, విజయ్, మన్నెం నాగేశ్వరరావు, కోల రంగయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

మోతె రూరల్, న్యూస్‌టుడే: నారాయణపురం మామిడితోటలో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఏర్పాటు చేసిన ఆత్మీయసభకు సోమవారం మండల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు పార్టీలు చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఎన్. లింగయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు

చిలుకూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జగ్జీవన్‌రాంనగర్ కాలనీకి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆత్మీసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్. పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చిలుకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లు స్వామి, పుల్లారావు తెలిపారు.



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

దాతల విరాళంతో ఆలయ నిర్మాణం



నడిగూడెంలో నిర్మాణంలో ఉన్న రామాలయం

నడిగూడెం, న్యూస్‌టుడే: భక్తులు, దాతల విరాళాలతో నడిగూడెంలో రూ. 30 లక్షల వ్యయంతో కోదండ రామాలయం నిర్మితమవుతోంది. నిర్మాణ పనులు పూర్తి చేసుకుని త్వరలో విగ్రహా ప్రతిష్ఠకు సిద్ధమవుతోంది. గతంలో నడి

రూ.30 లక్షల వ్యయంతో పనులు

గూడెం రాజా నిర్మించిన మందిరంలో స్థానికులు జెల్లా కాంతయ్య, కేశవయ్య విరాళంతో విగ్రహాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి స్థానికులు మందిరాన్ని నిర్వహిస్తున్నారు. పాత మందిరం నిర్మాణ పనులకు కాలం చెల్లడంతో భక్తులు విరాళాలతో దేవాలయ పున:నిర్మాణ పనులు చేపట్టారు. గత మార్చిలో పనులకు శంకుస్థాపన చేశారు.

ఎత్తయిన గోపురం... చుట్టూ ఆకట్టుకుంటున్న దేవుని ప్రతిమలు

ఎత్తయిన ప్రాకారంతో గోపుర నిర్మాణం చేపట్టారు. దేవాలయం చుట్టూ వివిధ రూపాల్లో దేవతా మూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టుకుంటోంది. గతంలో మందిరంగా ఉన్న దానిని దేవాలయంగా మార్చి జీవ ధ్వజస్తంభ ఏర్పాటుకు స0న్నాహాలు చేస్తున్నారు. నిర్మాణ పనులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. పనులన్నీ పూర్తి చేసి, త్వరలో విగ్రహాల పున:ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్మాణ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం తెలిపారు. దాతలు, భక్తులు, స్థానికుల సహకారంతో మందిర నిర్మాణ పనులు నిర్విఘ్నంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అందరూ సహకరిస్తే, త్వరలో జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సూర్యాపేట

నూతన కార్యవర్గం ఎన్నిక

భానుపురి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) సూర్యాపేట పట్టణ, మండల కమిటీలను సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు మహ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు వలికి రమేష్ తెలిపారు. సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శేఖర్, ఉపాధ్యక్షుడుగా మేకల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా శశిధర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. సూర్యాపేట మండలాధ్యక్షుడిగా కాసర్ల సునీల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కందుల పాల్‌రాజ్, ప్రధాన కార్యద ర్శిగా కనుకు గోపి, తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పూలే అవార్డులకు ఎంపిక

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా ప్రజా సంక్షేమ సంఘం ఖమ్మం స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రస్థాయిలో అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యేపూరి వెంక టేశ్వర్లు సోమవారం ప్రకటించారు. కోదాడకు చెందిన వాసవీ కపుల్స్ క్లబ్ కోదాడ అధ్యక్షురాలు ఒరుగంటి రమ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మానసిక విశ్లేషకులు చారు గుండ్ల రాజశేఖర్, సూక్ష్మకళాకారుడు తమలపాకుల సైదులు ఎంపికయినట్లు తెలిపారు. వీరికి ఈనెల 3న హన్మకొండలోని అంబేడ్కర్‌భవన్ ఆడిటోరియంలో బహు మతి ప్రదానం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమా నికి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతు న్నట్లు తెలిపారు.

సినిమాలు

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: అలంకార్ – 2కంట్రీస్, కిషోర్ – ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి); తిరుమల (వీఆర్టీఆర్) – ప్రాజెక్ట్-జెడ్, తేజ మూవీ మ్యాక్స్ –ఒక్క క్షణం; నవ్య– హలో

మంచినీటి సమాచారం

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ ఎల్ఐసీ రోడ్డు, శ్రీరాంనగర్ -1, శ్రీరాంనగర్ మన్నావర్పి, శ్రీరాంనగర్-2, మున్సిపల్ క్వార్టర్స్, కమేళ పైలె వల్, అలంకార్‌రోడ్డు, పీస్నార్ సెంటర్, పుట్టయ్య ప్రెస్, గీతా మందిరం, తాళ్లగడ్డ, మామిళ్లగడ్డ, చంద్రన్నకుంట, దుబ్బ తండా, భజనతండా, బలరాంతండా, ఇండస్ట్రియల్ ప్రాంతం, హౌసింగ్‌బోర్డు, గిరినగర్, హనుమాన్‌నగర్, అంబేడ్కర్‌నగర్, చింతలచెర్వు, తిరుమలనగర్, జాకీర్‌హుసేన్‌నగర్, రాజీవ్‌న గర్, రాపోలుగుడి, మైసమ్మగుడి, కాసరాబాద్ రోడ్డు, మందు లవాడ, ఎంఎఎం స్కూల్, సైనిక్‌పురి కాలనీ, ఇందిరమ్మకా లనీ-2లో మంగళవారం పురపాలిక శాఖ తాగునీటిని సర ఫరా చేయనుంది.

నిరంతర విద్యుత్తుపై హర్షం

ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్తు శాఖమంత్రి జగదీష్ రెడ్డి 24గంటల విద్యుత్తును అందించటం హర్షణీయమని సూర్యాపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ కసగాని లక్ష్మి అన్నారు. సోమ వారం విలేకరులతో మాట్లాడారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పీఏసీఎస్ ఛైర్మన్ బీరెల్లి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు కానాల మల్లారెడ్డి, బీరెల్లి రాంరెడ్డి, రైతులు ఉన్నారు.

మీరూ స్పందించండి..

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందిం చండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి.

కుడకుడరోడ్డు: 76759 19083,
సూర్యాపేట పురపాలిక: 91770 48340
ఆత్మకూర్ (ఎస్): 80085 74377
పెన్‌పహాడ్: 80085 74437, చివ్వెంల: 95051 69585
సూర్యాపేట గ్రామీణం: 99487 64165

ప్రారంభానికి నోచుకోని పనులు


నశింపేటలో కమ్యూనిటీహాల్ నిర్మాణంకోసం తీసిన గుంతలు

సమస్య: నశింపేటలో ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం మూడు నెలల క్రితం పునాది గుంతలు తీసి వదిలేశారు. నేటికీ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. సంబంధిత అధికారులు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి.

పంపిన వారు: **ముల్కలపల్లి రవి, నశింపేట**

సమాధానం: గుంతలు తీసిన చోట పాతబావి ఉన్నట్లు తేలింది. మళ్లీ స్థలాన్ని ఎంపిక చేసి పనులు ప్రారంభిస్తాం.

-మనోహర్, ఏఈ, పంచాయతీరాజ్, ఆత్మకూర్(ఎస్).

సేకరణ: నశింపేట(ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే

గుంతలమయంగా రహదారి


ఎంఎస్ఆర్ కిడ్జ్ పాఠశాల ఎదుట రహదారిపై ఏర్పడిన గుంతలు

సమస్య: సూర్యాపేట పట్టణంలోని ఎంఎస్ ఆర్ కిడ్జ్ పాఠశాల ఎదుట రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ఎదుటే గుంతలు ఉండటంతో విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే రహదారిపై గుంతలు పూడ్చివేయాలి.

పంపిన వారు: **ఎండీ మున్నీర్, స్థానికుడు**

సమాధానం: గుంతలు ఏర్పడిన విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరిస్తాం.

-వెంకటేశ్వర్‌రావు, పురపాలిక డీఈ

సేకరణ: విద్యానగర్(భానుపురి), న్యూస్‌టుడే

కాల్వలో నిలిచిపోయిన మురుగు

సమస్య: పట్టణంలోని బాలాజీ నగర్‌లో మదీనా మసీద్ వద్ద మురుగు కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. కాల్వలను పురపాలిక సిబ్బంది శుభ్రం చేయకపోవటంతో దోమలు వృద్ధి చెందుతు న్నాయి. వెంటనే కాల్వలో పూడికను తొలగించాలి.

పంపిన వారు: **అంబటి శ్రీనివాస్, బాలాజీనగర్, సూర్యాపేట**

సమాధానం: సమస్య దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం.

-సారగండ్ల శ్రీనివాస్, పురపాలిక శానిటరీ ఇన్‌స్పెక్టర్

సేకరణ: బాలాజీనగర్(భానుపురి), న్యూస్‌టుడే


బాలాజీనగర్‌లో చెత్తాచెదారంతో నిలిచిన మురుగు

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం


దుబ్బతండాలో పూడిపోయిన మురుగుకాల్వ

సమస్య: పెన్‌పహాడ్ ఆవాసం దుబ్బతండాలోని ప్రధాన వీధిలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో పూడి పోతున్నాయి. ఈ కారణంగా మురికినీరు వెళ్లకుండా పారిశు ద్ధ్యం అస్తవ్యస్తంగా తయారవు తోంది. విధిగా మురికి కాల్వను శుభ్రం చేయించాలి.

పంపిన వారు: **వెంకటయ్య దుబ్బతండా**

సమాధానం: గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తండాలోని డ్రైనేజీల్లో చెత్తాచె దారం తొలగించి పారిశుద్ధ్యం మెరుగు ప రుస్తాం. **-సర్పంచి కవిత, పెన్‌పహాడ్**


సేకరణ: పెన్‌పహాడ్, న్యూస్‌టుడే

అంబరాన్నంటిన సంబరాలు


ఖాసీంపేటలో కేక్ కోస్తున్న గండూరి ప్రకాశ్


శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


నెమ్మికల్ శ్రీదండుమైసమ్మ ఆలయంలో పూజలు


సూర్యాపేట: కేకు కోస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

ఖాసీంపేట(చివ్వెంల), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతన లక్ష్యాలను ఎంచుకొని వాటిని అధిగమిం చేందుకు ముందుకు సాగాలని తెరాస జిల్లా నాయకులు గండూరి ప్రకాశ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దురాజ్‌పల్లి ఆవాసం ఖాసీంపేట బెతెస్తా మినిస్ట్రీస్, సూర్యాపేట జిల్లా పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ దుర్గం ప్రభా కర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్ర మంలో గండూరి కృపాకర్, మైనార్టీ కో-ఆప్షన్ సభ్యురాలు పెద్ద పంగు స్వరూపరాణి, జ్యోతి కరుణాకర్, బైరు దుర్గయ్య, బూర సైదులు, తండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంలలో... మండల కేంద్రంలోని మన్నాచర్చి ఆధ్వ ర్యంలో క్రీస్తు భక్తులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం చర్చిలో జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ సామేల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: పాత సంవత్సరానికి వీడ్కోలు..కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా కేంద్రంలో యువతి, యువకులు సోమవారం సందడి చేశారు. నూతన సంవత్స రంలో శుభప్రాయాలు కలగాలని ఆలయాల్లో పూజలు నిర్వహిం చారు. దీంతో పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిట కిటలాడాయి.

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: మండలంలోని గాజులమెల్కా పురం ఆవాసం మొరసకుంట తండాలో సోమవారం భాజపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ కేక్ కోసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. పేదల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాజపా మండల యూత్ కమిటీ అధ్యక్షుడు గులాం, రాపర్తి వెంకన్న గౌడ్, పిడ మర్తి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బత్తుల రమేష్, రమణ చౌదరి, నామా ప్రవీణ్, బొళ్ల ఉపేందర్‌రెడ్డి, విజయ్ రెడ్డి, సోమయ్య, ఉపేందర్, ధర్మా నాయక్, సైదులు, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి(చివ్వెంల), న్యూస్‌టుడే: మండలంలోని దురా జ్‌పల్లి వద్ద గల ఆలేటి ఆటం అనాథాశ్రమంలో సోమవారం నిర్వాహకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనాథల నడుమ కేక్ కోసి పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన రాజేష్, బాల్లు, గురువయ్య, స్వరూప కుటుంబ సభ్యులు మిఠా యిలు, లడ్డూలు, బియ్యం అందజేశారు. ఆశ్రమ నిర్వాహకు రాలు వనజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్): నూతన సంవత్సర వేడుకలను మండ లంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 తర్వాత రహదారులు యువత కేరింతలతో మార్మోగాయి. తెల్ల వారుజామును మహిళలు 2018కి స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులు వేశారు. భక్తులు పెద్దఎత్తున నెమ్మికల్ శ్రీదం డుమైసమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు.


సూర్యాపేటలో కేకు కోస్తున్న శ్రీ బాలాజీ జూనియర్ కళాశాల అధ్యాపకులు

సూర్యాపేట

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

భానుపురి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) నూతన కాలమానిని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల రవికుమార్, సీహెచ్ భిక్షం మంత్రిని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి.ముత్తయ్య, ఉపాధ్యక్షులు, ఎం.కృపాకర్‌రెడ్డి, బి.శ్రీనివాసు, హనుమంతరావు, మల్లారెడ్డి, కార్యదర్శులు పి.వీరన్న, ఎస్.యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

ఏపూరు(ఆత్మకూర్(ఎస్)), న్యూస్‌టుడే: సూర్యాపేట వాసవీక్లబ్ దాతృత్వంతో మండలంలోని ఏపూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పళ్లాలు, గ్లాసులు, టై, బెల్టులు, బ్యాడ్జీలు, రాతపుస్తకాలు, ప్యాన్లు సమకూ



ఏపూర్ ప్రాథమిక పాఠశాల యాజమాన్యానికి అప్పగిస్తున్న ఫ్యాన్లు, ప్లేట్లు, రాతపుస్తకాలు

రాయి. సుమారు రూ.25వేల విలువగల ఈ వస్తువులను సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఓ సమావేశంలో వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోట శ్యాంప్రసాద్, ఎంపీడీవో తోట రమేష్, ఎంఈవో పి.ధారాసింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌కుమార్‌కు అందించారు. సమావేశంలో సభ్యులు బొమ్మిడి అశోక్, గుండా ఉపేందర్, సుధా మాధురి, దేవరశెట్టి సత్యనారాయణ, తల్లాడ సోమయ్య, ఉపాధ్యాయులు తల్లాడ రాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికి చేయూలి

భానుపురి, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్టీయూ) నూతన సంవత్సర దైనందిని, కాలమానినిలను



పీఆర్టీయూటీఎస్ నూతన దైనందినిని ఆవిష్కరిస్తున్న విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి, నాయకులు

సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఆవిష్కరించి మాట్లాడారు. పీఆర్టీయూటీఎస్ దైనందినితోపాటు రూపొందించిన జీవోల సంపుటి ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రాంబాబు, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పి.భాస్కర్‌రెడ్డి, చెర్కు శ్రీను, కృపాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ కన్వీనర్‌గా షేక్ చాంద్

చివ్వెంల, న్యూస్‌టుడే: భాజపా మైనార్టీ మోర్చా సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్‌గా చివ్వెంల మండల కేంద్రానికి చెందిన షేక్ చాంద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా చాంద్ మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలతోపాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

న్యూస్‌టుడే, తిరుమలగిరి(జగ్గయ్యపేట(గ్రామీణం): కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఖానాపురానికి చెందిన కుందు విజయభాస్కర్‌రెడ్డి, కరుణ దంపతులు రూ.లక్ష విరాళం ఈవో ప్రసాద్‌కు అందజేశారు. దాతలను స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు.

శిలాఫలకాలే దర్శనం

★ కమ్యూనిటీహాల్‌కు కరవైన భూములు



రాయినిగూడెంలో వంటగదులకు తీసిన పునాదులు

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి నెలలు గడుస్తున్నా నేటికీ నిర్మాణాలు చేపట్టకపోవటంతో శిలాఫలకాలే దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల నిధులు కేటాయించినా నిర్మాణాలు చేపట్టేందుకు అడ్డంకులు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

గాంధీనగర్‌లో రెండు పడక గదులకు

గాంధీనగర్ గ్రామంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆరు నెలలు దాటినా ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. 75 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినా నిర్మాణం ఎప్పుడూ పూర్తవుతుందోనని ఎదురు చూస్తున్నారు. నిధులున్నా పనులు ఎందుకు ప్రారంభించటం లేదని గ్రామస్థుల్లో చర్చనీయాంశమైంది. అధికారులను అడుగగా టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదని చెబుతున్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాళ్లకు

మండలంలోని రామన్నగూడెం, రామచంద్రాపురం, రామారం గ్రామాల్లో ఎస్సీ కమ్యూనిటీహాళ్లకు(సామాజిక భవనం) నిర్మాణాలకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలు వేసినా భూములు మాత్రం కేటాయించలేదు. భూములు దొరకటం లేదని ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నారు. అధికారులు మాత్రం సోలిపేట, దాసాయిగూడెం, రాయినిగూడెం, పిన్నాయిపాలెం గ్రామాల్లో నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని చెబుతున్నా నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. శిలాఫలకాలు వేసి నెలలు గడుస్తున్నా భూములు దొరకటం లేదని చెప్పడం గమనార్హం. ఒక్కో భవన నిర్మాణానికి రూ.7 లక్షల చొప్పున నిధులు కేటాయింపులు చేశారు.

రాయినిగూడెం పాఠశాలలో

రాయినిగూడెం పాఠశాల ప్రహరీ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తోంది. అయితే ఇక్కడ పాఠశాల ప్రహరీ చెరువు శిఖంలో నిర్మాణం చేస్తున్నారని, చెరువు నీటికి మునుగుతుందని ఒకరు కోర్టును ఆశ్రయించటంతో పనులు నిలిచిపోయాయి. రూ.15 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టి కోర్టును ఆశ్రయించటంతో గుంతలు తీసి పనులు ఆపారు. ముందస్తుగా అధికారులు దీనిపై దృష్టి



రాయినిగూడెంలో ప్రహరీకి తీసిన గుంతలు

సారించకపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనికి తోడు వంటగది నిర్మాణానికి గుంతలు తీసి ఉంచారు. ప్రహరీ లేకపోవడంతో పశువులు సైతం పాఠశాలలో సంచరిస్తున్నాయని, హరితహారంలో నాటిన మొక్కలు సైతం నాశనమవుతున్నాయని చెబుతున్నారు.

భూములు కేటాయించలేదు:

– మనోహర్ ఏఈ, సూర్యాపేట ఇన్‌ఛార్జి

రామన్నగూడెం, రామచంద్రాపురం, రామారం గ్రామాల్లో భూముల కేటాయింపు జరగలేదు. మిగతా చోట్ల పనులు జరుగుతున్నాయి. భూములు కేటాయింపులు కాగానే అక్కడ కూడా నిర్మాణాలు చేపడతాం. రాయినిగూడెం పాఠశాలలో నిర్మాణం పనులు మా పరిధిలో లేవు.

ప్రహరీ నిర్మాణం చేయాలి:

– నంద్యాల వాసుదేవరెడ్డి, రాయినిగూడెం



వెంటనే పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలి. మంత్రి నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తోంది. కోర్టు సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలి. ప్రహరీ కోసం తీసిన గుంతల్లో పిల్లలు పడే అవకాశం ఉంది. అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

చెరువు శిఖంలో నిర్మాణాలు చేయొద్దు:

– పాండునాయక్, ఏఈ నీటిపారుదల శాఖ, సూర్యాపేట

చెరువు శిఖంలో ప్రహరీ నిర్మాణాలు చేపడుతున్నారని మండల విద్యాధికారిణికి నోటీసులు ఇచ్చాం. చెరువు శిఖంలో నిర్మాణాలు చేపట్టొద్దనే నిబంధన ఉంది.

ఘనంగా శతఘటాభిషేకం

ఉండ్రుగొండ(చివ్వెంల), న్యూస్‌టుడే: వల్లభాపురం ఆవాసం ఉండ్రుగొండ గిరిదుర్గంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులకు స్వామి వారి అనుగ్రహం లభించేందుకు సోమవారం శతఘటాభిషేకం నిర్వహించారు. 108 కలశాల ద్వారా మంగళకర ద్రవ్యాలతో అర్చకులు స్వామివారికి సుగంధ పరిమళ అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు కాండూరి వినయ్‌కుమారాచార్యులు, ఉపేంద్రాచార్యులు, కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



ఉండ్రుగొండ గిరిదుర్గంలో లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు సూర్యాపేట పట్టణం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావటంతో గిరిదుర్గంలోని లక్ష్మీనరసింహస్వామి, శివాలయం తదితర దేవాలయాలు కిటకిటలాడాయి. చివ్వెంల మండల కేంద్రంలోని శివాలయం, 65వ జాతీయ రహదారి పక్కనే వల్లభాపురం ఆవాసం జగన్‌నాయక్‌తండా వద్ద గల ఏడుర్ల ముత్యాలమ్మ తల్లి దేవత ఆలయాలను సైతం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పూజలు నిర్వహించారు. చకిలం కృష్ణకుమార్, బండవి కృష్ణమోహన్, గోపాలకిషన్‌రావు, వై.శ్రీరాములు, మధుసూదన్‌రావు, పత్తిపాక దినరామయ్య, పాండురంగారావు, పర్వతం వెంకటేశ్వర్లు, ఎన్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శునకాలతో బెంబేలు

★ వీధుల్లోకి వెళ్లేందుకు జంకుతున్న ప్రజలు



పెన్‌పహాడ్ వీధిలో తిరుగుతున్న శునకాలు

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు శునకాల బెడదతో బెంబేలెత్తుతున్నారు. వీధుల్లోకి వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. వందలాది శునకాలు గ్రామాల్లోని వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ పిల్లలు, పెద్దలపై దాడి చేస్తున్నాయి. వీటి బారి నుంచి మూగజీవాలు మృతి చెందుతున్న ఘటనలు అనేకం. వికృతంగా దాడిచేయటంతో కొందరికి తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన వైద్యసేవల కోసం క్షతగాత్రులను హైదరాబాద్ తరలించాల్సిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఎక్కడెక్కడ.. మండల కేంద్రం పెన్‌పహాడ్‌తోపాటు ఆవాసాలు సీతారాంపురం, దుబ్బతండాలో శునకాల బెడద తీవ్రంగా ఉంది. గ్రామపంచాయతీ వారు పట్టించుకోక పోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మనుషులను గాయపర్చటంతో పాటు సీతారాంపురంలో ఇంటి వద్ద ఉంచిన 8 మేకపిల్లలపై దాడిచేసి చంపేశాయి. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. వీరెళ్లలో ఇటీవల ఒకే కుక్క ఏడుగురు వ్యక్తులపై దాడిచేసి గాయపరిచింది. గాజులమెల్కాపురం, దోసపహాడ్, జంగాల కాలనీ, పొట్లపహాడ్, అనంతారం, ధర్మాపురం, ఎన్.అన్నారం, లింగాల తదితర గ్రామాల్లో శునకాల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రెండు నెలలుగా వందమందికి పైనే శునకాల బాధితులు వైద్యం కోసం పీహెచ్‌సీకి వచ్చినట్లు సిబ్బంది తెలిపారు. ఓ బాలునిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఇలాంటి ఘటనలు వివిధ గ్రామాలు, తండాల్లో తరచూ చోటుచేసుకుంటున్నాయి. వెంటనే శునకాల బెడదను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

శునకాల బెడద నివారించాలి

– డి.సుధీర్‌కుమార్, మండల వైద్యాధికారి

శునకాల దాడిలో గాయపడిన వారు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల నుంచి అధికంగా పీహెచ్‌సీకి వస్తున్నారు. క్షతగాత్రులకు వెంటనే వైద్యసేవలు అందిస్తున్నాం. తీవ్రంగా గాయాలైన వారిని మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు పంపిస్తున్నాం. వీధి కుక్కల సమస్య నుంచి రక్షించేందుకు గ్రామాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పీహెచ్‌సీలో మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

తగిన చర్యలు చేపడతాం:

– రాఘవరెడ్డి, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ

మండలంలోని గ్రామాలు, తండాల్లో శునకాల బెడదను అరికట్టేందుకు ఆయా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో తగిన చర్యలు చేపడతాం. గ్రామపంచాయతీ పాలకులు, గ్రామ అధికారులు శునకాల బెడదను తొలగించటంపై దృష్టిసారించాలి. గ్రామంలో వీధికుక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకుంటాం.